Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 142 Issue No :142 | గురువారం Thursday | జనవరి 22, 2026 22 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అమెరికాలో ఆందోళనలు

వాషింగ్టన్ : గత ఏడాది కాలంగా ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల వలసదారులపైనా, తక్కువ సంపాదించే బృందాలపైన, ఇతర రంగాలపైన తీవ్ర ప్రభావం పడుతుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అజెండాను తిరస్కరిస్తూ.. మంగళవారం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. దాదాపు 900కి పైగా శాంతియుతంగా జరిగిన ఆందోళనల్లో వేలాదిమంది పాల్గొన్నారు. ఈ ఆందోళనల సందర్భంగా నిరసనకారులు "ఫ్రీ అమెరికా వాకౌట్' అని పిలుపునిచ్చారు. జాతీయ కార్యాచరణ దినోత్సవంలో భాగంగా జరిగిన ఈ ఆందోళనలు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యాయి. చేసే పనిని వదిలిపెట్టి, పాఠశాలలను, వ్యాపారాలను విడిచిపెట్టి, దేశాన్ని విచ్ఛిన్నం చేసిన అధ్యక్షుడి నిరంకుశత్వాన్ని, బలప్రయోగ పద్ధతులకు సవాల్ చేస్తూ వీధులలోకొచ్చి నిరసనల్లో పాల్గొనాలని పౌరులు పిలుపునిచ్చారు.

- మిగతా 2లో..

"ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్‌జగన్‌మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. గతంలో ఒకసారి ఇలా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. కొంతకాలం తర్వాత తిరిగి, ఏలూరు నియోజకవర్గంతో ఆ తరహా సమావేశాలు ప్రారంభించారు. ఇక నుంచి ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం అవుతానని, ఈ సందర్భంగా వైయస్ జగన్ ప్రకటించారు.ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల సమావేశంలో వైయస్ జగన్మాట్లాడుతూ"

# మీ కోసం వస్తున్నా...



- పాదయాత్రతో ప్రజలను కలుస్తా... » కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయలేదు » ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం
- జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం » ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత » ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది
- జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు » ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే
- ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను » ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటాను
- ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ » సమావేశంలో వైయస్ జగన్

నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యకర్తలతో గతంలో సమావేశమయ్యాం. మళ్లీ ఇప్పుడు ఏలూరు నియోజకవర్గంతో ఆ కార్యక్రమాన్ని తిరిగి మొదలుపెడు తున్నాం. ఇక ముందు వారానికి ఒక నియోజకవర్గాన్ని ఎంచుకుని ఇలా సమావేశం అవుతాం. చూస్తుండగానే దాదాపు రెండేళ్లు గడుస్తున్నాయి. వచ్చే నెల చివరలో లేదా మార్చి మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశపె డతారు. అంటే ఈ ప్రభుత్వానికి ఇంకా మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమే.

2 లో



## సభకు రాకుండా జీతాలు తీసుకుంటే ఎలా

- ఇది ముమ్మాటికీ అనైతిక చర్యే అవుతుంది
- ఇలాంంటివి నిరోధించేలా చట్టం తీసుకుని రావాలి
- శాసనసభాపతుల సదస్సులో స్పీకర్ అయ్యన్న వ్యాఖ్య

లక్నో : శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు.

- మిగతా 2లో..



## సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

- ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు

చెన్నై : తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో..

# ముందుచూపుతో ప్రణాళికాబద్ధ పనితీరు



- ఆశావాద జీవితంతో అడుగులు వేస్తున్నా » కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా » దావోస్‌లో అంతర్జాతీయ మీడియాతో చంద్రబాబు

దావోస్ : భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పనిచేయడం తనకు అలవాటు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తాను ఆశావాదినని అంటూ..ముందుచూపుతో వ్యవహరించి.. వినూత్నంగా ఆలోచించి.. చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని ఉద్ఘాటించారు. దావోస్‌లో మూడో రోజు చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు.


రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం.

2 - పేజీలో -

# పర్యాటకానికి ఏపీ అన్ లాక్

## హోటల్ రంగంలో అపార అవకాశాలు

- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా » దావోస్‌లో తమారా లీజర్ సీఈఓతో సీఎం చంద్రబాబు » విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు




2 - పేజీలో -

దావోస్: రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్ లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని సీఎం పారిశ్రామిక వేత్తలకు వివరించారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. రాష్ట్రంలోని ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివరించిన సీఎం హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



# పసిడి పరుగు..

## ఆల్ టైమ్ రికార్డుకు బంగారం ధర!

- ఎంసీఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ ధర సరికొత్త ఆల్ టైమ్ రికార్డ్
- 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,970కి చేరిక
- అమెరికా-యూరప్ వాణిజ్య యుద్ధ భయాలే ప్రధాన కారణం
- భారీగా పెరిగిన వెండి ధరలు..కిలో రూ.3.32 లక్షలు దాటిన వైనం
- సురక్షిత పెట్టుబడిగా బంగారంలోకి మళ్లుతున్న ఇన్వెస్టర్లు

న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్లో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో పసిడి ఫ్యూచర్స్ ధర మునుపెన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతుందన్న భయాలు, డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లకు మొగ్గుచూపారు.

2 లో




## పోలవరం ప్రాజెక్ట్‌లో ముగిసిన విదేశీ నిపుణుల బృందం పర్యటన

- తొమ్మిది గంటల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన 12 గంటల పాటు సమీక్షలు

2 లో..

ప్రజాభూమి
గురువారం, జనవరి 22, 2026 

# సంపాదకీయం

## లోక్‌పాల్ తోనే రాజకీయ
# అవినీతికి అడ్డుకట్ట

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పడే ఈ రెండు రాష్ట్రాలు అప్పల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పలను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవ్‌స్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీశ్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పడు బిఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తాము అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్ట అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివననీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే పక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

# మీ కోసం వస్తున్నా...



అలాగే మిగిలింది మూడేళ్లు మాత్రమే. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. ఆ విధంగా దాదాపు ఏడాదిన్నర పాటు, నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈ ం ో జు పరిపాలన చాలా అన్యాయంగా జరగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావడంతో వ్యవహరిస్తున్నారు. పాలనంతా అబద్దాలు మోసాలు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చింది. ఈరోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. జగన్ ఉన్నప్పుడే బాగుండేది. ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. అదే చంద్రబాబు బిర్యానీ పెడతానని నమ్మించి, చివరకు పొలావ్ కూడా లేకుండా చేశారని అంతా బాధపడుతున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్. అన్ని కష్టాలున్నా ప్రజలను ఇబ్బంది పెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. అదే ఈరోజు ప్రజల్లో, ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. మనం ఓడిపోయిన తర్వాత, చంద్రబాబు పాలన మళ్లీ తిరిగి చూసిన తర్వాత, ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. సూపర్ సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదు. అన్నీ మోసాలే. ఏదీ అమలు లేదు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూళ్లు పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూళ్లు, ప్రైవేటు స్కూళ్లతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు–నేడు మనబడి లేదు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు లేవు. పిల్లలకు టోఫెల్ క్లాస్‌లు లేవు. గోరుముద్ద కూడా క్వాలిటీ లేకుండా పోయింది. పిల్లల ప్రాణాలు పోతున్నాయి. నాడు గవర్నమెంట్ స్కూళ్లలో అడ్మిషన్ల కోసం ఎమ్మెల్యేల నుంచి కూడా రికమెండేషన్లు ఉండేవి. ఆ స్థాయిలో గవర్నమెంటు స్కూళ్లకు డిమాండ్ ఉండేది.

అదే ఇప్పుడు దాదాపు 9 లక్షల మంది పిల్లలు గవర్నమెంటు స్కూళ్ల నుంచి చదువు మానేశారు. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూళ్లలో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ 8 క్వార్టర్లు పెండింగ్. ఒక త్రైమాసికం అయిపోగానే, దానికి సంబంధించిన డబ్బులు జమ చేసే వాళ్లం. 2024లో ఎన్నికలకు ముందు జనవరి నుంచి మార్చి వరకు ఇవ్వాల్సిన త్రైమాసిక చెల్లింపు, ఏప్రిల్‌లో ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయింది. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోవడంతో, అప్పటి నుంచి ఫీజుల చెల్లింపు లేకుండా పోయింది. ఒక్కో క్వార్టర్‌కు రూ.700 కోట్లు. అలా 8 క్వార్టర్లకు సంబంధించి రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. అలా రూ.4,900 కోట్లు బకాయి పడ్డారు. వసతిదీవెన కింద మనం పిల్లలకు కోర్సును బట్టి ఏటా రూ.20 వరకు ఇచ్చే వాళ్లం. అలా ప్రతి ఏప్రిల్ లో రూ.1100 కోట్లు ఇచ్చే వాళ్లం. ఈ ప్రభుత్వం రెండేళ్ల నుంచి ఇవ్వక రూ.2200 కోట్లు బకాయి పడింది. అలా చదువుల రంగం పూర్తిగా నాశనం అయింది. ఇక్కడ చదవాలంటే పిల్లలు భయపడుతున్నారు.

ఆరోగ్యశ్రీ కనుమరుగు చేశారు. నెలకు రూ.300 కోట్లు దానికి కావాలి. మన హయాంలో 3300 ప్రొసీజర్లకు విస్తరించి, రూ.25 లక్షల వ్యయం వరకు ఉచిత వైద్యం అందించాం. దాదాపు 20 నెలల నుంచి నెలకు రూ.300 కోట్ల చొప్పున దాదాపు రూ.6 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే.. రూ.4 వేల కోట్లకు పైగా బకాయి పడ్డారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదు.

మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూరై?తన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి.

ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. నాడు గ్రామాల్లో ప్రతి అడుగులో రైతుల చేయి పట్టుకుని నడిపించిన ఆర్బీకేలు ఇప్పుడు పని చేయడం లేదు. ఉచిత పంటల బీమా లేదు. సున్నా వడ్డీ పంట రుణాలు లేవు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటలకు మద్దతు ధర లేదు. చివరకు రైతు భరోసాలో కూడా మోసం. రూ.40 వేలకు బదులు రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు.

అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలు. దాన్నీ నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు.

ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా.అన్నింటా విఫలమైన ప్రభుత్వం, ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైయస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చెల్లెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరపున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం.ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి. ఏలూరులో మన పార్టీ నాయకుడు జేపీ (జయప్రకాష్)కి మీ అందరి సహకారం కావాలి. మీరంతా ఆయనకు తోడు కావాలి అంటూ "వైయస్ జగన్, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు జయప్రకాష్, కారుమూరి సునిల్‌తో పాటు, దాదాపు 200 మంది ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ముందుచూపుతో ప్రణాళికాబద్ధ పనితీరు

విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. 30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చు కుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్–బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం' అని చంద్రబాబు అన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్‌లో ముగిసిన విదేశీ నిపుణుల బృందం పర్యటన.

**ప్రజాభూమి ప్రతినిధి,పోలవరం:** పోలవరం ప్రాజెక్టులో విదేశీ నిపుణుల బృందం మూడు రోజుల పర్యటన బుధవారంతో ముగిసింది. గురువారం ఈ నిపుణులు రాజమహేంద్రవరం లో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ ఎం. రమేష్ కుమార్ తో సమావేశం అవుతారు. శుక్రవారం అథారిటీ సి ఈ ఓ తో ఢిల్లీలో సమావేశం అవుతారు. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకో, కేంద్ర జలవనరుల శాఖ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిఎస?ంఆర?స్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , , పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, చీఫ్ ఇంజనీర్ ఎం. రమేష్ కుమార్ ,ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతానిలతో కలిసి మూడు రోజుల్లో గ్యాప్ 1, డి హిల్, గ్యాప్ 2, జి హిల్, ప్రధాన డాం ఎగువ, దిగువ భాగాలు, డి వాల్ , డీ వాటరింగ్ ఛానల్, రాక్ ఫిల్, క్లే స్టాక్, మెయిన్ డాం గ్యాప్ 1 లో మట్టి పటిష్టత ఎలా ఉందొ తొమ్మిది గంటలపాటు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ తరువాత 12 గంటలపాటు సమీక్షించారు. తాము పరిశీలించిన అంశలపై తొలి రెండు రోజులు కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ భక్షి అధ్యక్షతన సమావేశమై చర్చించారు. మూడో రోజు జరిగిన సమావేశానికి పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ ఎం. రమేష్ కుమార్ అధ్యక్షత వహించారు. మూడు రోజులపాటు జరిగిన క్షేత్రస్థాయి పరిశీలన, సమీక్ష సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాగునీటి సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కే నరసింహమూర్తి, ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ప్రాజెక్ట్ నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి పాల్గొని విదేశీ నిపుణులు, కేంద్ర ప్రభుత్వ అధికారుల సందేహాలు నివృత్తి చేశారు. చివరి రోజు క్షేత్రస్థాయి పరిశీలనలో గ్యాప్ 1 లో తాము రెండో రోజు సూచించిన విధంగా గట్టి పరిచిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తరువా ఆ మట్టిని తొలగించారు. మట్టి ఎలా గట్టి పడుతోంది, గట్టి పడిన తరువాత దాని స్థిరత్వం ఎలా ఉంది అనేది పరిశీలించారు. ఈ పరీక్ష అనంతరం ప్రాజెక్టులో నిర్మాణంలో ఉన్న వివిధ పనులను పరిశీలించారు. ఆ తరువాత మూడో రోజు తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాలతో పాటు అన్ని పనులపై సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టులో మూడు రోజులపాటు పర్యటించిన విదేశీ నిపుణులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వర రావు ను ఈ ఎన్ సి నరసింహమూర్తి జ్ఞాపికతో పాటు శాలువాతో సత్కరించారు.

# పర్యాటకానికి ఏపీ అన్ లాక్





ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరించారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపైనా సీఎం తమారా లీజర్ ప్రతినిధులతో చర్చించారు. ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయని ఇప్పుడు ఏపీ అన్ లాక్ అయ్యిందని స్పష్టం చేశారు. టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుందని... ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయని వివరించారు. హోటల్ రంగానికి ఏపీలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించారు. కమ్యూనిటీ ఫస్ట్ అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్యాలు కల్పించేందుకు కూడా సిద్ధమని సీఎంకు వివరించారు.

**సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ ఆసక్తి**

ప్రపంచ ఆర్థిక సదస్సులో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాజ్ వట్టికూటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఆ సంస్థ సీఈఓ స్కాట్ శాండ్ఫ్లుఫెర్ కూడా ముఖ్యమంత్రితో జరిగిన భేటీకి హాజరయ్యారు. వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలోని ఓ ప్రైవేటు యూనివర్సిటీలోని యువతకు ఇప్పటికే ఏఐ అకాడెమీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ప్రారంభించినట్టు కాలిబో సంస్థ తెలియచేసింది. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. విశాఖ మధురవాడలోని ఐటీ సెజ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు కాలిబో ఏఐ సంస్థను కోరారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్ హాజరయ్యారు.

# పసిడి పరుగు..



దీంతో ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 4.25శాతం (సుమారు రూ. 4,100) పెరిగి 10 గ్రాములకు రూ.1,56,970 వద్ద సరికొత్త ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. ఎంసీఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ ధర 2.71శాతం పెరిగి కిలోకు రూ. 3,32,451కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. కామెక్స్‌లో ఔన్స్ బంగారం ధర 4,849 డాలర్లకు చేరింది.

**పెరుగుదలకు కారణాలివే..**ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాలపై అమెరికా సుంకాలు విధించనుందని, జూన్‌లో ఈ సుంకాలను 25 శాతానికి పెంచవచ్చని వచ్చిన నివేదికలు ఈ ర్యాలీకి ఆజ్యం పోశాయి. దీంతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలగా, ఇన్వెస్టర్లు బంగారం, వెండి వైపు మళ్లారని పృథ్విఫిన్‌మార్ట్ కమోడిటీ రీసెర్చ్ విశ్లేషకులు మనోజ్ కుమార్ జైన్ తెలిపారు. దీనికి తోడు రూపాయి బలహీనపడటం కూడా దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతునిస్తోంది. సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటి రంగాల నుంచి వెండికి పారిశ్రామిక డిమాండ్ బలంగా ఉండటంతో దీర్ఘకాలంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న నెలల్లో ఎంసీఎక్స్?లో కిలో వెండి ధర రూ.3,50,000 స్థాయికి చేరవచ్చని భావిస్తున్నారు.

## ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అమెరికాలో
# ఆందోళనలు

ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల వందలాది సమాజాల్లో భయాన్ని పుట్టించాయి. ప్రపంచస్థాయిలో దౌత్యపరంగా కూడా ఆ దేశాన్ని ఒంటరిని చేశాయని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, నిరంకుశ పద్ధతులకు సహకరించడం ఆపినప్పుడే అమెరికాకు స్వేచ్ఛ లభిస్తుందని.. అందుకే 'ఫ్రీ అమెరికా వాకౌట్' అనే పిలుపునిచ్చినట్లు పౌరులు వెల్లడించారు. ట్రంప్ ఏడాది పదవీ కాలంలో సమాజంలో దాడులు పెరగడం, భద్రత పేరుతో నగరాలు ఆర్మీ చేతుల్లోకి వెళ్లడం.. వలసదారులపై దాడులు విపరీతంగా పెరగడం, కుటంబంలోనే విభజనలు ఏర్పడడం, నిఘా పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినట్లు పలు సంస్థల నిర్వాహకులు వెల్లడించారు. ఈ భయాందోళనల మధ్యే ట్రంప్ పదవీ కాలం సంవత్సరం గడిచిపోయింది. ఈ నిరసనల వల్లనైనా రెండో సంవత్సరంలో బలమైన ఉద్యమాలకు ప్రేరణనిస్తాయని తాము నమ్ముతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ట్రంప్ విధానాలను 58 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. జీవన వ్యయాన్ని మెరుగుపరుస్తామని, దేశీయ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరిస్తామని అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ చెప్పిన వాగ్దానాలను అమలు చేయలేదు. పైగా అమెరికాలో ప్రస్తుతం 2020 తర్వాత అత్యధిక స్థాయిలో నిరుద్యోగం 4.6 శాతానికి చేరుకుంది. ద్రవ్యోల్బణం 3 శాతానికి చేరుకుంది. ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానాల్ని పదిమందిలో ఆరుగురు పౌరులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు సంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు స్థానిక సమ్మెలకు పిలుపునిచ్చారు.

## సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

## సభకు రాకుండా జీతాలు తీసుకుంటే ఎలా

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్–నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలని అయ్యన్నపాత్రుడు సూచించారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

# గణతంత్ర స్ఫూర్తితో వేడుకలకు సిద్ధంకండి

**- ప్రగతి పథం, ప్రజలను చైతన్యం తులను చేసేలా శకటాల ప్రదర్శన**
**- అధికారులు సమన్వయంతో పనిచేయండి**
**- ఎన్టీఆర్ జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్టీఆర్ జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలను గణతంత్ర స్ఫూర్తికి అనుగుణంగా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రపథంగా ఎన్టీఆర్ జిల్లాస్థాయి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ... జాయింట్ కలెక్టర్



ఎస్.ఇలక్కియతో కలిసి బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

నిర్వహించారు. వేడుకలకు పటిష్టమైన, విస్తృత ఏర్పాట్లు చేయాలని.. ఏదాది కాలంలో ప్రగతి పథాన్ని, సాధించిన విజయాలను అద్దం పట్టేలా ప్రజలను చైతన్యవంతులను చేసేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ @ 2047, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు, మహిళా సాధికారత, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాంకేతికత, పారిశ్రామిక ప్రగతి, వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్.. ఇలా వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక ఏర్పాట్లు, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, భద్రతా చర్యలు, ప్రజలకు సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో దేశభక్తి, ఐక్యత భావనను పెంపొందించేలా, ప్రజలను జాగృతం చేసి అభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉండాలన్నారు. జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు సీటింగ్, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, కవాతు నిర్వహణ తదితరాలపై దృష్టిపెట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, రెవెన్యూ, పోలీస్, విద్య, గృహ నిర్మాణం, డీఆర్డీఏ, వ్యవసాయం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇది కీలక సమయం.. అలసత్వం వద్దు..

**పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి.. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి.. తల్లిదండ్రుల నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించాలి... జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రానున్న నెల రోజులు విద్యార్థులకు అత్యంత కీలకమైన సమయమని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పరీక్షలను ధైర్యంగా ఎదురుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలని పరీక్ష ఫలితాలలో పూర్తి స్థాయి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు.విద్య సంవత్సరం ముగిసి పరీక్షలు నిర్వహించే సమయం మొదలవుతున్న నేపథ్యంలో పాఠశాలలో తనిఖీలలో భాగంగా జిల్లా. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం నగరంలోని సివిఆర్ హైస్కూల్ను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల విద్యా భోదనను పరిశీలించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలించి పలు ప్రశ్నలు వేశారు. గణితం, సోషల్ స్టడీస్కు సంబంధించి అడిగిన ప్రశ్నలకు విద్యార్థుల నుండి వచ్చిన సమాదానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏ విషయాన్ని చదువుతున్నా 360 డిగ్రీ కోణంతో అధ్యయనం చేయాలని.. అప్పుడే నేర్చుకున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుండా జీవితాంతం ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో, నిత్యం నేర్చుకోవాలనే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి, ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. ఉపాధ్యాయులు ఆత్మప రిశీలన, నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థుల తల్లిదండ్రులలో గౌరవం పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనన్నారు. పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు దోహదపడుతుందన్నారు ఈ విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు.సబ్జెక్టు ఉపాధ్యా యులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు మిగిలిన తరగతుల విద్యార్థులపై కూడా అంతే శ్రద్ధ కనపరచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీశ ప్రధానోపాధ్యాయునికి సూచించారు.ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు..

## గురువే కసాయిగా మారిన వేళ

- పాఠశాలలో పైశాచికం -డ్రిప్ పైపుతో దళిత విద్యార్థిపై దాడి
- ఉపాధ్యాయుడికి వంత పాడిన ప్రధానోపాధ్యాయుడు
న్యాయం చేయాలంటూ తల్లిదండ్రుల ఆందోళన



ప్రజాభూమి,వేముల
మండలం లో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడు అమానుషంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత విద్యార్థి కార్తీక్‌ను ఉపాధ్యాయుడు మహేశ్వర్‌రెడ్డి డ్రిప్ ప్లాస్టిక్ వైరు తీసుకొని వీపు కందిపోయేలా చితకబాదిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. వేముల ఎస్సీ కాలనీకి చెందిన కొవ్వూరు నాగమణి నాగరాజు దంపతుల కుమారుడు కార్తీక్ స్థానిక జడ్పీ హైస్కూల్లో చదువుతున్నాడు. బుధవారం పాఠశాలకు వెళ్లిన కార్తీక్ అల్లరి చేస్తున్నాడంటూ ఉపాధ్యాయుడు మహేశ్వర్‌రెడ్డి తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రిప్ పైపుతో వరుసగా కొట్టడంతో విద్యార్థి వెన్నెముక భాగం వాపుకు గురైంది. ఈ విషయం ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు వెళ్లి ప్రశ్నించారు. అయితే ఉపాధ్యాయుడు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తించడంతో పాటు కులం పేరిట దూషించాడని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. దీనికి తోడు ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి కూడా ఉపాధ్యాయుడి వైపే వంతపాడినట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఆగ్రహించిన కార్తీక్ తల్లిదండ్రులు, బంధువులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించారు. అయితే అక్కడ ఎస్సై అందుబాటులో లేకపోవడంతో వారు నిరీక్షించాల్సి వచ్చింది. తమ బిడ్డపై దాడి చేసిన ఉపాధ్యాయుడు మహేశ్వర్‌రెడ్డి, అతనికి మద్దతుగా నిలిచిన ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన ఉపాధ్యాయులే






హింసకు పాల్పడటం ఆందోళనకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ సంఘటన పై కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్,వేముల మండలం విద్యాశాఖ అధికారి రఫీక్ నీ వివరణ అడగగా జరిగిన సంఘటన తమ దృష్టికి వచ్చింది అని,ఒక కమిటీని నియమించి చర్యలు తీసుకుంటాం అని అన్నారు.హెడ్ మాస్టర్ నాగిరెడ్డి నీ వివరణ అడగగా దాటవేశారు.గతం లో కూడా ఈ పాఠశాల పై పలు అభియోగాలు రావడం జరిగింది.ఇప్పటికైనా పై అధికారులు దృష్టి పెట్టి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అలాగే ఉపాధ్యాయులు పిల్లల పై వివక్ష లేకుండా చదువు చెప్పాలి అని కోరుకుందాం.




## ఆలయాలలో నాయి బ్రాహ్మణులను నియమించండి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలలో నాయి బ్రాహ్మణులను నియమించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన కడప సుభాష్ ను సత్కరించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ దేవస్థానంనకు దాదాపు వంద కోట్ల మేర ఆస్తులతో పాటు ఏటా కోటి రూపాయలు ఆదాయం వస్తున్నా సాంకేతిక కారణాలను బూచిగా చూబుతూ గత ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఆలయాలలో పూజా కార్యక్రమాలలో భజంత్రిలు తప్పనిసరిగా ఉండాలి కాబట్టి తప్పనిసరిగా వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు కే. రామచంద్రారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివ కృష్ణ, మునగల రాము, గణేష్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తోనే సురక్షిత ప్రయాణం : సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె
వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రయాణం చేయాలని, అలా చేయడం ద్వారా తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ టి. నరసింహులు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, ప్రమాదాలు సంభవించినప్పుడు తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను రక్షించే ప్రధాన సాధనమని సీఐ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు, ముఖ్యంగా యువత నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నపాటి ప్రమాదం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశముందని, కాబట్టి ముందస్తు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారులపై తమతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా మన చేతుల్లోనే ఉంటాయని గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన కోరారు. పోలీస్ శాఖ తరపున రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను పూర్తిగా నియంత్రించగలమని సీఐ టి. నరసింహులు స్పష్టం చేశారు.



## లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టారీత్యా చర్యలు

**-విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దండి**
**-అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యాసంస్థల్లో విద్యార్థినిలు, ఉపాధ్యాయినిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ హెచ్చరించారు. చట్టానికి ఎవరు అతీతులు కాదన్నారు. బుధవారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పాఠశాల అధ్యక్షులు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి కంపల్లె శైలజ పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు, యువతే దేశ సంపద అన్నారు. విద్యార్థి దశ నుంచి వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాలు ప్రస్తుతం పట్టణ, గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిందని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు చెడు మార్గంలో ప్రయాణించే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచిడ మార్గంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు సైతం పిల్లలను సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉంచే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో పాటు సమాజంలో చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి, వారి చిన్నారుల బాధ్యతను అపరిచితులకు, బాధ్యతారాహిత్యంగా ఉన్నటువంటి వారికి అప్పగించకుండా జాగ్రత్త పడేవిధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన పెంచాలన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ధనార్జనయే కాకుండా వారి విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల నడివడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా ఆ విద్యా సంస్థకు మాయని మచ్చ మిగులుతుందన్నారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం సమన్వయంతో విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు వేణుగోపాల్, రియాజ్, పాఠశాల



హెచ్ఎం గాయిత్రి, న్యాయవాదులు సంతోషి కుమారి, నవేరా, రవిచంద్ర, మురళీ, ఎస్ఐ ఇసాక్ తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీగా గోపాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం ఆదనపు జిల్లా, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా (ఏపీపీ) సీనియర్ న్యాయవాది ఏ.గోపాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులను విడుదల చేసింది. హిందూపురం కోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులు వాది స్తూ అనుభవం ఉన్న సీనియర్ న్యాయవాది గోపాలకృష్ణ ను రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీ పోస్టుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణ, వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా తన దృష్టికి వచ్చిన కేసుల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



## నేటి నుండి బోధనేతర సిబ్బందికి వర్క్ షాప్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జోన్ IV ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కార్యాలయ నిర్వహణ, వృత్తిగత అభివృద్ధి అనే అంశాల గురించి రెండు రోజుల పా టు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. గురు, శుక్రవారం ఈ వర్క్ షాప్ జరుగుతుందని, కడప కళాశా ల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా. కె.జ్ఞానేశ్వర్ గురువారం జరిగే ప్రారంభ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. ఆర్జేడీ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయకుమార్, విశ్రాంత అధికారులు జయచంద్రుడు, శ్రీనివాసులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు. జోన్ IV లోని డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న సూపరింటెండెం ట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది దాదాపు 100 మంది పాల్గొంటున్నారని తెలిపారు.

## శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల
పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన ఈ క్యాలెం డర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.వి రమణ, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు,దినేష్ మెడిక ల్స్ యజమాని మేడం దినేష్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, ఆలూరు సందీప్, అంబకపల్లె బాబు, విజయ,పురుషోత్తం, రమణారెడ్డి, ఆలయ ధర్మకర్త సభ్యులు దశరథ రామిరెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి స్వర్ణ వస్త్రం నిధికి 8 గ్రాముల బంగారం అందజేత



ప్రజాభూమి ప్రతినిధి–భీమవరం

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేలుపు ఆరాధ్య దైవం. శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి స్వర్ణ వస్త్రం నిధికి భీమవరం కి చెందిన వేగ్నేశ్న భరత్ కుమార్ వర లక్ష్మి నాగ ప్రసన్న దంపతులు బుధవారం 8 గ్రాముల బంగారం విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. నాగభూషణం ధర్మకర్తలు అమ్మవారి ఫోటో ప్రసాదాలు అందజేశారు.

## పోణంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో డ్రోన్ ద్వారా సామూహిక పిచికారీ.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు మండలం పోణంగి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు డిపియం బి.వెంకటేష్ సూచనలు మేరకు రైతు మరిపూడి హరిబాబు తన 13 ఎకరాల పెసర పంటలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేశారు. రసాయన వ్యవసాయంలో పురుగు మందులు వినియోగం వల్ల అధిక ఖర్చులు మరియు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు పేర్కొన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించు కోవచ్చని, అనారోగ్య సమస్యలు నివారించవచ్చని తెలిపారు. ఈ క్రమంలో తన పొలంలో సామూహికంగా డ్రోన్ సహాయంతో 13 ఎకరాల్లో పిచికారీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ పిచికారీలో వేపగింజలు కషాయం, చేపబెల్లం ద్రావణం, మరియు జీవ అమృతంను కలిపి వినియోగించా మని తెలిపారు. ఈ విధానం ద్వారా పంటలకు సహజరక్షణ లభించడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పంట ఉత్పాదకత కూడా పెరుగుతుందని వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు రైతులకు ఆర్థికంగా ఆరోగ్యపరంగా లాభదాయకమని పేర్కొంటూ ఇతర రైతు సోదరులు అందరూ కూడా ఈ విధానాలను అనుసరించాలని వారు సూచించారు.


## అశ్వవాహనంపై శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజైన బుధవారం స్వామివారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ ఝామున సుప్రభాత సేవ, స్నానం, విశేష అలంకరణతో పాటు నిత్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సగర సంఘం ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం జరగగా, సాయంత్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంత కృష్ణ శాంతి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## 20 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో రూ. 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న నాలుగు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. త్వరలోనే పనులు పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని, దెందులూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న అంతర్గత రోడ్లు మరియు డ్రెయిన్లు సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రుద్రం కోటలో పశువైద్య శిబిరం

- పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.
- పశువైద్య శాఖ అధికారి మల్లంపల్లి సాయిబుచ్చారావు

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు



ప్రతి ఒక్క రైతు పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పశువైద్యాధికారి మల్లంపల్లి సాయి బుచ్చారావు సూచించారు. మండలంలోని రుద్రం కోట గ్రామములో బుధవారం నిర్వహించిన పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చారావు మాట్లాడుతూ, పశుపోషకులు తమ పశువులు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ తగు చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం కల్పించిన బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సారె. బాబ్జి, అమరవరపు. ఎంకన్న, కొవ్వాల. క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రుద్రంకోట గ్రామంలో పశుసంవర్ధక అధికారులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశు వైద్యశాఖ అదిఖారి ఏడి మల్లం పల్లి. సాయి బుచ్చారావు ఆదీనం లో జరుగుతున్న ఈ కార్యక్రమం లో పశువుల పట్ల వాటికి వచ్చే రోగాలపై నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. పశువులు చనిపోతే రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయడానికి పశు బీమా పథకం వర్తిస్తుందని, దీని ద్వారా రైతులకు 85 శాతం ప్రీమియం, రైతు వాటా 15 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. పశువుల కొరకు ప్రభుత్వం వారు జనవరి నెల 19వ తేదీ నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు వైద్యశాల శిబిరాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇన్సూరెన్స్ చేసిన తర్వాత పశువులు మరణిస్తే ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని రైతులకు ఇన్సూరెన్స్ ఎలా చేసుకోవాలో కూడా తెలపడం జరిగినది. అనంతరం పశుసంవర్ధక శాఖ వారు పశువుల అవగాహన కొరకు రూపొందించినటువంటి బ్రోచర్స్ ను విడుదల చేయడం జరిగినది. అనంతరం పాడి రైతులకు పశువుల ఆరోగ్యం కొరకు ఉచితంగా మందులు అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బీజేపీ నాయకులు పశుసంవర్ధక శాఖ అధికారి కె. అశోకు, కె. రాంబాబు సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులు జలమిషన్‌తోనే పనులు

### రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు రాక పనుల్లో నత్త నడక

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి ప్రతి కుటుంబానికి సురక్షిత త్రాగునీరు అందించాలనే సదుద్దేశంతో జల్జీవన్ మిషన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనికోసం 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి మిగిలిన 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకుని ఇంటింటికి మంచినీటి సరఫరా పథకం అమలు చేయాలని సూచించింది. మనిషికి మొదటి ప్రాధాన్యత కలిగిన మంచినీరు ఇవ్వాలనే దృఢ సంకల్పం కేంద్రానికి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కు చేయాలని ఇష్టం వున్నా నిధులు కొరత తో ఈ పథకానికి శాపంగా మారింది. దీంతో ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నెలలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు వేలాది కోట్లు రూపాయలు నిధులు విడుదల చేస్తున్నారు. అయితే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల వద్ద నిధులు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ముందుగా ఆ వాటా మేరకు పనులు చేయిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు లేక డేలా పడి మార్చి వరకు




గెంటేస్తున్నారు. కొన్నిచోట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్నిధులు మేరకు పనులు చేయించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విధులను గుత్తేదారులు చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం వాటనిధులను గుత్తేదారులకు ఇవ్వకుండా నిలిపివేస్తున్నారు.. ఈ పాత బకాయి నిధులను ఏప్రిల్ లో వచ్చే కేంద్ర ప్రభుత్వం మీద నుంచి చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఈ విధంగా జలజీవన్ మిషన్స్ పథకం పనులు సాగిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల కాలంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకం గా తెచ్చిన నిధులు 3000 కోట్ల రూపాయలతో అధిక పనులు చేపట్టినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ జల్జీవన్ మిషన్ నిధులు కేంద్రం ఇవ్వడం రాష్ట్రం దగ్గర భాగం నిధులు లేకపోవడం వల్ల ఇవ్వలేకపోవడం తో కేంద్ర ప్రభుత్వం జల్ జవాన్ మిషన్ పథకానికి శాపంగా మారినట్లు తెలుస్తోంది. అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఓటర్ల నమోదులో అగ్రగామిగా పశ్చిమ గోదావరి జిల్లా

### జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకోనున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజా భూమి ప్రతినిధి–భీమవరం

ఓటర్ల నమోదులో విశేష ప్రతిభ కనబరిచి పశ్చిమ గోదావరి జిల్లా మరో ఘనతను సాధించింది. జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదు సాధించేందుకు చేపట్టిన సమర్థవంతమైన చర్యలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణికి “ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డులు - 2025” కు ఎంపిక చేస్తూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది . జనవరి 25న నిర్వహించనున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ చర్యలు చేపట్టిన జిల్లాలను రాష్ట్ర ప్రధాన ఎన్ని



కల అధికారి కార్యాలయం ఎంపిక చేసింది. ఈ ఎంపికలో అత్యధిక ఓటర్ల నమోదు విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా ఒక్కటే అవార్డుకు ఎంపిక కావడం విశేషం. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జనవరి 25 న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ అవార్డును స్వీకరించనున్నారు. మొత్తం 12 జిల్లాలను వివిధ విభాగాల్లో ఎంపిక చేయగా, ఓటర్ల నమోదులో అగ్రగామిగా నిలిచిన జిల్లాగా పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు అభినందించారు.

# చాచా సేవలు చిరస్మరణీయం


### ఎఏంసి చైర్మన్ కోడి విజయ్ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

న్యాయవాదిగా ప్రజలకు ప్రముఖ న్యాయవాది స్వర్గీయ రావూరి జవహర్లాల్ నెహ్రూ( చాచా) అందించిన సేవలు చిరస్మరణీయమైనవని ఎ ఎం సి చైర్మన్ కోడి విజయ్ భాస్కర్, మరియు పలువురు వక్తలు చాచా సేవలు కొనియాడారు. పాలకొల్లులోని చాచా స్వగృహం వద్ద చాచా సంతాప సభ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. చాచా




సోదరుడు రాజా, చాచా కుమారుడు డిఎస్పి అభిషేక్, అడ్వకేట్ వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంతాప సభలో చాచా బంధువులు, మిత్రులు, న్యాయవాదులు చాచా సమాజానికి



అందించిన సేవలను గురించి కొనియాడారు. ఈ సభలో విశ్రాంత ఐ ఆర్ ఎస్ అధికారి కర్నెన బాలకృష్ణ,డాక్టర్ ముచ్చర్ల సంజయ్, ముచ్చర్ల శ్రీరామ్,మెకా త్రిసులపాణి,రావూరి అప్పారావు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, బంధువులు,మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతి



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమని, క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యంతో ముందుకు సాగితే విజయం సాధ్యమని నూజివీడు మాజీ ఉప విద్యాశాఖాధికారి సీవీఎల్ నరసింహారావు తెలిపారు. భయాన్ని దూరం పెట్టి ఆత్మవిశ్వాసంతో చదవాలని, రోజువారీ పునశ్చరణ అలవాటు చేసుకోవాలని సూచించారు. పరీక్షలను ఒత్తిడిగా కాకుండా అవకాశంగా భావించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని చెప్పారు. ఈ ప్రేరణ తరగతిలో మండల విద్యాశాఖాధికారి 2 కొవ్వలి ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత, సీనియర్ ఉపాధ్యాయురాలు బీవీఎస్ లక్ష్మి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచి నరసింహారావును శాలువాతో సత్కరించారు

# జిల్లాకు అమరజీవి జలధార పథకానికి రూ. 1400 కోట్లు మంజూరు

- గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించేందుకు అమరజీవి జలధార పథకం కింద రూ 1400 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు లోని ఆయన కార్యాలయంలో బుధవారం జిల్లాలో పథకం అమలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ప్రజల ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అమరజీవి జలధార పథకం పనులు చేపట్టామన్నారు. గోదావరి నది ఉన్న డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పగా, నీరు కలుషితం అవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో తొలి దశలో ఐదు జిల్లాలు ఈ పథకాన్ని అమలు చేయనున్నారని అందులో పశ్చిమగోదావరి జిల్లా ఒకటన్నారు. గోదావరి జలాలను పైపులైన్ ద్వారా నేరుగా ఇళ్లకు



అందించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి విజ్జేశ్వరం దగ్గర 155 ఎం ఎల్ డి ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్, ఇంటెక్ వెల్, ఓ హెచ్ బి ఆర్ , ఫిల్టర్ బెడ్స్, సంపులు , పైప్ లైన్ వంటి నిర్మాణాలు 1000 కోట్లతో చేపడుతున్నామన్నారు. విజ్జేశ్వరం వద్ద గోదావరి నీరును తీసుకొని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా సుఖసంతోషాలుగా వండాలి అన్నదే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల ఆశయం అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని కూడా అందించలేకపోయారన్నారు. జల జీవన పథకం కింద కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా సరిగా ఖర్చు పెట్టకపోగా రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయింది అన్నారు. డెల్టా తాగునీరు అవసరాలను గుర్తించి ముగిసిన జల జీవన గడువు 20 27 వరకు పొడిగించినందుకు ప్రధాన మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలను మంత్రి రామానాయుడు తెలిపారు.

# బాల్యవివాహ నిషేధ చట్టం- 2006 పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి డి.శ్రీలక్ష్మి వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయం-మిషన్ వాత్సల్య, భీమవరం పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో పాలకొల్లు అర్బన్ పరిధిలోగల దేశాలమ్మ గుడి మరియు పెద్ద గోపురం గుడిలో పూజారులకు అర్చకులకు మరియు గుడి యొక్క సంస్థాన అధికారులకు బాల్ వివాహ ముక్త్ భారత్, 100 రోజుల కాంపెయిన్ సెకండ్ స్పెల్ లో భాగంగా బాల్యవివాహ నిషేధ చట్టం- 2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకులు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం. ఉమ గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాలికకు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరం నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయం మిషన్ వాత్సల్య - సంస్థాగత సేవల రక్షణ అధికారి, పి.మమతశ్రీ మాట్లాడుతూ వివాహం చేసేటప్పుడు పూజారులు వధువు మరియు వరుడు యొక్క పుట్టిన తేదీకి సంబంధించి స్కూలు నుండి సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డు లోని పుట్టిన తేదీ వివరాలను, ఆధారాలను జాగ్రత్తగా పరిశీలించి వివాహ వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని తెలియజేశారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిపించినచో చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంద నే విషయాలను తెలియజేశారు. పాలకొల్లు ఎక్కడ సూపర్వైజర్ సత్యవేణి గారు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జరిగిన నష్టాలను గురించి వివరించారు. పాలకొల్లు టౌన్ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. ఎస్ మార్లింగం ఎక్కడైనా బాల్య వివా హం జరిగితే వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద గోపురం దేవస్థాన సూపరింటెండెంట్ పీ.వీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంతవరకు ఈ సంస్థానంలో బాల్య వివాహం చేయడం జరగలేదని వధువు మరియు వారి యొక్క వ్యక్తిగత మరియు



పుట్టిన తేదీ వివరాలను చాలా జాగ్రత్తగా పరిశీలించిన తదుపరి వివాహం చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో దేశాలమ్మ గుడి పూజారులు అర్చకులు మరియు పెదగోపురం గుడి యొక్క అర్చకులు పూజారులు పురోహితులు, స్థానిక ఏ.ఎన్.ఎం. ఆశా కార్యకర్తలు స్థానిక మహిళా సంరక్షణ కార్యదర్శులు, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వీరందరితో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవేణి గారు బాల్య వివాహ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించినారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

గురువారం 22, జనవరి 2026

మహిళా జడ్పీటిసిల ఆగ్రహంతో......

# పేరుకే పెత్తందారులు గ్రామాలకు ఎటువంటి ఉపయోగం లేదు.

- జడ్పీటీసిలుగా ఉన్నామే గాని ఉపయోగం లేదు...
- నిధులు లేక అభివృద్ధి శూన్యం.
- వాడి వేడిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ బడ్జెట్ సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమావేశం మందిరిలో చైర్మన్ విపత్తి వేణుగోపాల రావు అధ్యక్షతన కొనసాగించిన సమావేశం అధికార పక్షం ప్రతిపక్షం మధ్య వాడివేడిగా బుధవారం కొనసాగింది. సభ ప్రారంభం ముందే మహిళా జడ్పీటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారుగా వైసీపీ పార్టీకి చెందిన మహిళా జడ్పీటిసిలు అందరూ ఏకతాటిపై ముక్తకంఠంతో అధికార పక్షానికి తూట్లు పొడిచే విధంగా సమస్యల బాణాలను సంధించారు. ఉమ్మడితో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న జడ్పీటీసీలు గా ఉన్నాము గాని నిధులు లేక ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఒక పైసా కూడా ఖర్చు చేయలేకపోయామని జడ్పీటిసిగా మండలంలో ఏ విధమైన అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో కొన్ని మండలాల్లో ప్రోటోకాల్ సైతం అధికారులు పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే పెళ్లాడాను కూడుపెట్లం కూడు పెట్టడం కులం నుంచి లేదు అన్న చందాగా ఉందని మహిళా జడ్పీటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడడంతో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఇసుక సీనరీ , స్టాంప్ డ్యూటీ జిల్లా పరిస్థితికి రావాల్సిందే అని వాటిపై తక్షణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని సూచించారు. అంతేకాక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రిలయన్స్ ఓఎన్జిసి వేదాంత వంటి ఆయిల్ కంపెనీలు బకాయిలు సుమారు 500 కోట్ల రూపాయలు జిల్లా పరిషత్ కు చెల్లించాల్సి రావలసి ఉందని వాటిని వసూలు చేసి జడ్పీటిసి సభ్యుల ద్వారా ఆయా మండలాలకు నిధులు కేటాయించి నట్లయితే జడ్పీటిసి లకు విలువ పెరుగుతుందని సభాధ్యక్షులు దృష్టికి తీసుకు వచ్చారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సూచన ప్రకారం ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల నుండి వివిధ సంస్థల ద్వారా రావాల్సిన 500 కోట్ల రూపాయలను గూర్చి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ప్రత్యేకంగా నిర్వహించి సభ్యులు వెల్లడి చేస్తే అభిప్రాయ ప్రకారం కార్యాచరణ రూపంలో ఆ బకాయిలను రాబట్టేందుకు కృషి చేస్తామని సభకు తెలిపారు. 2025–26 సంవత్సరానికి 43 లక్షల మిగులుతో 1019 కోట్ల సవరణ బడ్జెట్ ను, 2026–27 సంవత్సరానికి 45 లక్షల మిగులుతో 2712 కోట్ల 65 లక్షల అంచనా బడ్జెట్ ను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాపరిషత్ సర్వ సభ్య సమావేశం ఆమోదించింది. 2025–26 సవరణ బడ్జెట్ లో షెడ్యూల్ కులాల సంక్షేమానికి 249 లక్షలు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి 99 లక్షలు, స్త్రీ శిశు సంక్షేమానికి 249 లక్షలు, త్రాగు నీటి సరఫరాకు 199 లక్షలు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయ, పశు సంవర్ధన, సాంఘిక సంక్షేమానికి 165 లక్షలు, అభివృద్ధికి 381 లక్షలు నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు

ఈతకోట బ్రిడ్జి పునర్నిర్మాణానికి 2.90కోట్ల నిధులు మంజూరు.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



రావులపాలెం – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, మౌలిక సదుపాయాల కల్పన మీద అధికంగా ప్రభుత్వం దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఈతకోట వద్ద గోరింకల డ్రైన్ పై నాలుగు లైన్ల రహదారి తో కూడిన బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి 2.90కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. నిధులు మంజూరు చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య లు పరిష్కారమవుతాయని, దేవరపల్లి వైపు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈతకోట నుంచి వయా దేవరపల్లి మీదుగా కొత్తపేట రావడానికి వాహనదారులకు, ప్రజలకు అనువుగా ఉంటుందని తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు గొల్లపాలెం విద్యార్థిని సుష్మ.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం 10 వ తరగతి విద్యార్థి బుడితి సుష్మ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల హెచ్చవతీతీచం ఎస్ ఎస్ బి సుశీల మణి తెలిపారు. ఈమేరకు బుధవారం ఈవిషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 11 నుండి 13 వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 సాఫ్ట్ బాల్ స్టేట్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫిబ్రవరి 4 నుండి 8 వరకు చత్తిస్గర్ రాష్టం బిలాస్ పూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తుందని పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపిక అయిన సుష్మ ని శిక్షణ ఇచ్చిన పీడీలు సునీల్, ఇమ్మాయేల్ రాజ్ ని గ్రామ సర్పంచ్ పి. ప్రసన్న మౌనిక, ఉపసర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, నీటి సంఘ అధ్యక్షులు రామారెడ్డి, చంద్రు వీర్రాజు చౌదరి, అంగర శ్రీను, తోట కృష్ణ, నున్న కాశీ విశ్వనాథ్, దీవెన మెడికల్స్ వెంకన్న బాబు,పలివెల రాజు, మాత నాగరాజు, చిన్నా డాక్టర్,ఉపాధ్యాయులు గంగరాజు, ప్రసాద్, ప్రమీల, దుర్గా రత్నం తదితరులు అభినందించారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన లారీ



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

బండిరేవు గ్రామ శివారు సమీపంలో నబరంగాపూర్ (ఒడిశా) నుంచి జామయలు కర్రల తో భద్రాచలం ఐటీసీ పేపర్ మిల్లుకు వెళున్న ఒడి24డి6679 మధ్యాహ్నం లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా డ్రైవర్ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలను గమనించిన డ్రైవర్,క్లినర్ సురక్షితంగా వాహనం నుంచి కిందకు దిగారు.సకాలంలో నేషనల్ హైవే 30 రోడ్డు వేస్తున్న యస్ ఆర్ సి కాంట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ సహాయంతో, పోలీసులు సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయగలిగారు. అనంతరం కూనవరం నుండి అగ్నిమాపక యంత్రం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు.ఏటపాక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

భారతీయ తీర రక్షక దళం ఆధ్వర్యంలో

## 50వ ఆవిర్భావ దినోత్సవం (స్వర్ణోత్సవం జయంతి) వేడుక

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



కాకినాడ తీర ప్రాంత ప్రజల్లో సముద్ర భద్రత, సురక్ష, అవగాహనను పెంపొందించేందుకు ఒక బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ 19 జనవరి 2026న విశాఖపట్నంలో ఉన్న తూర్పు తీర కమాండర్ (కోస్ట్ గార్డ్ కమాండర్ – ఈస్ట్రన్ సీబోర్డ్) ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై, 23 జనవరి 2026న చెన్నైలోని మరినా బీచ్ వద్ద ముగియనుంది. ఈ ర్యాలీ సుమారు 850 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయనుంది.ఈ బైక్ ర్యాలీ 19 జనవరి 2026న ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ (ఐ సి జి ఎస్ ) కాకినాడను చేరుకుంది. ఈ సందర్భంగా, ఐ సి జి ఎస్ కాకినాడ ర్యాలీ బృందంతో కలిసి కుంభాభిషేకం వద్ద ప్రత్యేక కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ (సిఐ పి ) నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మత్స్యకార సముదాయ సభ్యులకు డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్మిటర్లు (డి ఏ టి ), లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ వంటి భద్రతా పరికరాల ప్రాముఖ్యత మరియు వినియోగంపై అవగాహన కల్పించారు. అవగాహన పెంపొందించేందుకు ప్రాయోగిక ప్రదర్శనలు కూడా నిర్వహించగా, మత్స్యకారులకు 24x7 సహాయ నంబర్ '1554' గురించి సమాచారం అందించారు. ఈ ర్యాలీ జనవరి 20 తేది న ఐ సి జి ఎస్ కాకినాడ నుండి చెన్నై దిశగా ప్రయాణాన్ని కొనసాగించింది. మార్గమధ్యంలో నిజాంపట్నం మరియు కృష్ణపట్నం వద్ద విరామాలు ఉంటాయి. 12 మోటార్ సైకిళ్లతో పాటు సహాయక వాహనాల మద్దతుతో సాగుతున్న ఈ ర్యాలీ మార్గమధ్యంలోని అనేక ప్రధాన మత్స్యకార గ్రామాల గుండా ప్రయాణిస్తుంది. సముద్ర భద్రత, సురక్ష మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వివిధ మత్స్యకార గ్రామాలలో కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదనంగా, భారతదేశానికి ఉన్న సమృద్ధమైన సముద్ర వారసత్వం మరియు దేశ సముద్ర ప్రయోజనాలను కాపాడడంలో భారతీయ తీర రక్షక దళం పోషిస్తున్న కీలక పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ లక్ష్యం అధికారులు తెలిపారు.

## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ సత్యం కు ఆహ్వానం .



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంకు అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ లోక్ భవన్లో అదే రోజు నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ మేరకు ఈవిషయాన్ని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ద్వారా వాసంశెట్టి సత్యం కు ఆహ్వానం అందిందని ఈసందర్భంగా తెలియజేశారు. సమాజానికి వివిధ రూపాల్లో సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఎట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానించడం పరిపాటికాగా ఇందులో భాగంగా రామచంద్రపురం నియోజవర్గం తోపాటు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఎట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వాసంశెట్టి సత్యం వెళ్ళనున్నారు . ఈసందర్భంగా ఆయనని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అభినందించారు.

రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా

## కాకినాడ వాసన్ ఐ కేర్ వాహనదారులకు ఉచిత కంటి శిబిరం...

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



37వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా కాకినాడలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో డ్రైవర్ల అందరికీ నెలరోజుల పాటు ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు కాకినాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రామారావు, వైద్యులు తెలిపారు. రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను ట్రాఫిక్ సిఐ రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నది అక్షర సత్యమని, కంటి చూపు లేకుండా ఒక పూట కూడా జీవించలేమని పేర్కొన్నారు రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనాలు నడిపేవ్యక్తులజీవితాలనుమెరుగుపరచడంపై వాసన ఐ కేర్ వారి ఆధ్వర్యంలో సుమారు నెలరోజుల పాటు వాహనదారులకు ఉచిత ఉచిత కంటి శిబిరం తో పాటు స్వస్థత చికిత్స అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు.ఈ అవకాశాన్ని ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ప్రైవేట్, ఆర్టీసీ, ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని నేటి నుండి ఫిబ్రవరి 20వ తేదీ వరకుఈ అవకాశం ఉంటుందని రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటి సమస్యలను తొలగించుకోవాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి సెంట్రల్ మేనేజర్ స్వామి వందనం, డాక్టర్లు మణిమాల, శ్రీమౌనిక తదితరులు పాల్గొన్నారు.

## హరిత నగరంగా కాకినాడ పట్టణాన్ని తీర్చిదిద్దాలి

ఇంచార్జి కలక్టర్ అపూర్వ భరత్

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



కాకినాడ నగరంలో మరిన్ని మొక్కలు పెంచడం ద్వారా హరిత నగరంగా తీర్చిదిద్దడానికి ముందుకు రావాలని దానికి యూత్ రెడ్ క్రాస్ ద్వారా విద్యార్థిని విద్యార్థులను భాగస్వాములు చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కలక్టరేట్ లో జరిగిన జిల్లా జూనియర్ , యూత్ రెడ్ క్రాస్ విభాగాల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ పిలుపునిచ్చారు.యువతలో పఠనా శక్తిని పెంచాలని తద్వారా వారు మంచి ఆలోచనలతో , విజ్ఞానంతో జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించడానికి దోహదపడుతుందని తెలియజేశారు . అన్ని పాఠశాల లోను , కళాశాల లోను జూనియర్ , యూత్ రెడ్ క్రాస్ విభాగాలను ప్రారంభించాలని , విద్యార్థులకు ప్రథమ చికిత్స , బ్లడ్ గ్రూపింగ్, పరిశుభ్రత వంటి అంశాలపై కార్యక్రమాలను నిర్వహించుటకు తీర్మానించారు . ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రథమ చికిత్సలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తద్వారా పాఠశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించుటకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా.ఎన్.సుగుణ, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, రెడ్ క్రాస్ కార్యదర్శి కే . శివకుమార్ , అడిషనల్ డిఎం ఢ హెచ్ ఓ డాక్టర్ ఎస్. చలమయ్య . పి ఆర్ కాలేజ్ యూత్ రెడ్ క్రాస్ విభాగాల సమన్వయకర్త డాక్టర్ జయదేవ్ , ప్రధానోపాధ్యాయులు ఎం . కుర్మా రావు , సిహెచ్. సత్తి బాబు మరియు వివిధ పాఠశాలలు , కళాశాలల విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు .

## హసన్ బాధ లో సామాజిక తనిఖీ గ్రామ సభ




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వి.బి.జి.రామ్ జి గా మార్చబడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా 2024–2025 సంవత్సరానికి సంబంధించి డి. ఆర్.పి.వడ్డి రమణ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. సోషల్ ఆడిట్ రిపోర్ట్ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావుకు సిబ్బంది అందజేశారు.సర్పంచ్ మాట్లాడుతూ వి.బి.జి.రామ్ జీ జాబ్ కార్డు అర్హత కలిగిన వారు అప్లై చేసుకోవాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు పని దినాలు పెంచడం, సమయానికి వేతనాలు, నిరుద్యోగ భృతి వంటి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉపాధి హామీ పథకం వేతనదారులు,జె.ఇ. ఎం ఈశ్వర రావు, పంచాయితీ కార్యదర్శి సబ్బెళ్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ నరహరిశెట్టి సత్తిబాబు, సచివాలయం, పంచాయతీ రెవిన్యూ సిబ్బంది,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థలంలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ లింకు రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో శివారు రంగస్థలం కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి జ్యోతుల పెదబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్. సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతటి ఈశ్వరుడు. సచివాలయం కార్యదర్శి సచివాలయ టెక్నికల్ సిబ్బంది.ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లి నాగు. చెక్క రాజు కోవెల బాలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ బుక్ పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు



ఎటువంటి తప్పుఒప్పులకు ఆస్కారం లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో రైతులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామ సచివాలయం కార్యాలయంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో ఈ కెవైసి ., పట్టాదార్ పాస్ పుస్తకాలలో మార్పులు, పొరపాటుగా ముద్రించిన వాటిని సరిచేసి రెవిన్యూ సిబ్బంది అందిస్తున్నారా? లేదా ? అని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల జారీలో రైతులను రెవిన్యూ సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అనే విషయాన్నీ కూడా కలెక్టర్ రైతులను అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మీ భూమి.. మీ హక్కు కార్యక్రమం కింద పట్టాదార్ పాస్ పుస్తకంలో పొరపాట్లను సరిచేసి రాజముద్రతో రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమ న్నారు. రైతులు తమ వివరాలను ఈ కెవైసి చేసుకుని, వారి పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఏమైనా పొరపాటు ముద్రణ ఉంటే వాటి వివరాలతో దరఖాస్తు చేస్తే వెంటనే వాటిని సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరు గుతుందని, రైతులందరూ ఈ ఆవాసకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పెదపాడు తహసిల్దార్ కృష్ణ జ్యోతి ఎంపీడీవో అమీలుజమ, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 25న యోగి వేమన జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో ఈ నెల 25వ తేదీన ఆదికవి యోగివేమన జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు రెడ్డి జెఏసి నాయకులు తెలిపారు. బుధవారం రెడ్డి జెఏసి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ, వేమన జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10.30 గంటలకు రెడ్డి జేఏసీ పిలుపు మేరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. హొహిందూపురం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి బెంగళూరు రోడ్డులోని వేమారెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. అక్కడ ఉన్న వేమన విగ్రహానికి పూలమాలలు వేసి మారుతి లేవుట్ లో రెడ్డి సంఘం స్థలంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెడ్డి సోదర, సోదరీమణులందరూ పార్టీలకు, వర్గాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షులు అంజన రెడ్డి, రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,శ్యాం ప్రసాద్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆనంద రెడ్డి, ఉగ్రారెడ్డి, హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోం

## పోతుకుంటలో చర్చి పై దాడిని తీవ్రంగా ఖండించిన పరిటాల శ్రీరామ్

**-చర్చిని పరిశీలించి.. దెబ్బతిన్న వస్తువులకు ఆర్థిక సాయం చేసిన శ్రీరామ్**
**-కొందరి చిల్లర పనుల వలన శాంతియుత వాతావరణం దెబ్బతింటుంది**
**-దీనిపై పోలీసులు కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటారన్న శ్రీరామ్**

ప్రజా భూమి, ధర్మవరం



శాంతియుతంగా ఉన్న ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధి లోని పోతుకుంటలో ఉన్న చర్చిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. చర్చిపై దాడి సంఘటనను తెలుసుకుని బుధవారం ఆయన అక్కడికి వెళ్లారు. చర్చిని పరిశీలించి..



ఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. అధైర్యపడవద్దని.. ఈ దాడి చేసిన వారిని కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారన్నారు. చర్చిలో దెబ్బతిన్న వస్తువుల కొనుగోలుకు శ్రీరామ్ రూ.30 వేల ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్ లో కూడా ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం చూస్తుందని వారికి ధైర్యం



చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత 15ఏళ్లుగా ఇక్కడ చర్చి ఉందని.. చుట్టుప్రక్కల ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తుంటారన్నారు. ఎవరికీ ఇబ్బంది కల్గించని వాతావరణం ఉండేదన్నారు. కానీ కొందరు ఆకతాయిలు చర్చిపై దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం వంటివి హేయమైన చర్యలంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చిల్లరి పనుల వలన ఇక్కడ ప్రజల మధ్య వైషమ్యాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఒకరికొకరు స్నేహపూర్వక వాతావరణంలో ఉన్నవారు పెడార్థాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ సంఘటనలో బాధ్యులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని పోలీసులను కోరామన్నారు. డీఎస్పీ సహా మొత్తం సిబ్బంది దీనిపై విచారణ చేస్తున్నారన్నారు. ధర్మవరంలో ఇలాంటి చర్యలను సహించేది లేదని.. ప్రభుత్వం ఎవర్నీ ఉపేక్షించదని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు..

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

### - రైతు సంఘం నాయకులు

ప్రజా భూమి, ధర్మవరం



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుదించాలని రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు గోడ పోస్టర్లను విడుదల చేశారు. ధర్మవరం మండల పరిధిలోని గరుడంపల్లి, ఉప్పునేసినపల్లి, గ్రామాలలో సిఐటియు, సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ 2005సం.లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వామపక్ష పార్టీల కృషితోనే కేంద్ర ప్రభుత్వం, ఈ పథకం అమలు చేయడం జరిగిందన్నారు.ఈ పథకంలో, అత్యధిక మంది కూలీలు, పేద రైతులు, దళితులు, గిరిజనులు, అట్టడుగు వర్గాల పేదలు, వెనుకబడిన కులాల వారు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందిన పేదలకు, ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు.ఈ పథకంలో మహిళలకు సమాన పనికి సమాన వేతనం అమలవుతుందన్నారు.ఇలాంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే విధంగా చట్టాలు చేయడాన్ని సిపిఎం పార్టీ, సిఐటియు గా తీవ్రంగా ఖండిస్తున్నామని కార్పొరేట్ల ఒత్తిడితోనే కొత్త చట్టం తెచ్చిందని ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అధిక భారం పడుతుందని, పాత చట్టం ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించే వారు అని తెలిపారు. కానీ కొత్త చట్టం వల్ల రాష్ట్రాలు 40 శాతం కేంద్రం 60 శాతం నిధులు భరించవలసి వస్తుందని అందువలన ఈ కొత్త చట్టాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, నరసింహారెడ్డి, చంద్రాయుడు, సిఐటియు నాయకులు ఎల్, ఆదినారాయణ,షాక్షావలి, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన: సి.విష్ణు చరణ్

- నిబంధనల ప్రకారం పిజిఆర్ఎస్ తదితర మార్గాల ద్వారా వచ్చిన గ్రీవెన్స్ ని, రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం
- జిల్లా జీడీపీ పెంచేందుకు చర్యలు తీసుకుంటాం..
- కలెక్టరేట్ లో అనంతపురం జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.విష్ణు చరణ్





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా కూడా బాధ్యతలను స్వీకరించారు. బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నుంచి నూతన సంయుక్త కలెక్టర్ గా, ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో నూతన జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ అని, తాజాగా జరిగిన బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా నియమించడం జరిగిందన్నారు. దీనికంటే ముందు తాను చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, తరువాత వెస్ట్ గోదావరి జిల్లాలో నర్సాపురం సబ్ డివిజన్కి సబ్ కలెక్టర్గా, ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారిగా పని చేశానన్నారు. అనంతరం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్గా పని చేశానని, తదనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ సెక్రటరీ కూడా పని చేశానని తెలిపారు. ఈరోజు అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్నానన్నారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెడుతున్నారని, ప్రతి జిల్లా అభివృద్ధికి కావలసిన అంశాలపై, ఉన్నాయనీ, పురోగతిపై వివరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీడిపి పెంచడం అన్నది ప్రతి జిల్లాకి సీయం చాలా ప్రత్యేకంగా తీసుకున్న ఒక అంశం అన్నారు. ఏ విధంగా అయితే మన జిల్లాకి జీడిపి పెంచగలమో దాని ప్రకారం అన్ని సెక్టర్స్ లో కూడా.. ప్రైమరీ, సెకండరీ, అన్ని సెక్టర్స్ లో కూడా ఏ విధంగా అయితే మనం పెంచగలమో అవన్నీ కూడా ప్రయత్నిస్తామన్నారు. రెవెన్యూ సమస్యలు అన్నవి ఎప్పుడూ వస్తూనే ఉంటాయని, ఏదైతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో అవన్నీ కూడా త్వరితగతిన పిజిఆర్ఎస్ లో వచ్చిన గ్రీవెన్స్ కానీ, రెగ్యులర్గా వస్తున్న గ్రీవెన్స్ కానీ ఏవైనా సరే నిబంధనల ప్రకారం అన్ని కూడా పరిష్కారం చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పిజిఆర్ఎస్ లో, రాష్ట్ర స్థాయిలో ఒక 70 నుంచి 80 శాతం గ్రీవెన్స్ అన్నీ కూడా రెవెన్యూ పైన వస్తున్నాయని చెప్పడం జరిగిందని, మన జిల్లాలో పరిస్థితి ఏంటనేది ఒకసారి సమీక్ష చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారం చేయగలమో అప్పుడే చాలా వరకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రీవెన్స్ని కూడా చాలా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ డ్యూటీ చార్ట్ ఉంటుంది, ప్రతి ఒక్కరు చేయవలసిన పనులు ఉంటాయని, ఎవరి పనులు వాళ్ళు సక్రమంగా చేస్తూ ఉంటే సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరిని మోటివేట్ చేస్తూ, స్ఫూర్తిని ఇస్తూ వాళ్ళకి ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ కు చేరుకున్న నూతన సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్ కి డిఆర్ఓ ఎ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యోగేశ్వరి దేవి, రియాజుద్దీన్, వసంతలత, ఎండోమెంట్ ఏసీ మల్లికార్జున ప్రసాద్, తదితరులు పూలమొక్కలు అందించి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ కేశవ నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఎస్డీసి ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిజిహెచ్ అడ్మిని(స్టేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, నాగరాజు, ల్యాండ్ రిఫామ్స్ స్పెషల్ తహసీల్దార్ వేణుగోపాల్, కలెక్టరేట్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 24న కడపలో వెనుకబడిన ప్రాంతాల రాష్ట్ర సదస్సు

### -కరపత్రాలు విడుదల చేసిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కడప నగరంలోని పాత రిమ్స్ లో బీసీ భవన్ లో ఈ నెల 24వ తేదీన వెనుకబడిన ప్రాంతాల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు సంబంధిత నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సదస్సులో రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సమస్యలపై, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వెనకబాట తనంపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆలాగే సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపాదికన పూర్తి చేయాలని, విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్రంలో ఇప్పటివరకు పాలకులు అత్యధికులు రాయలసీమ వాసులేనని, అయితే రాష్ట్రం రెండు ముక్కలు అయినప్పటి నుండి ఈనాటి వరకు ముఖ్యమంత్రి స్థానంలో రాయలసీమ వాసులే ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాయలసీమ ప్రాంతం, ప్రకాశం, నెల్లూరు అభివృద్ధి ఆమడదూరంలో ఉన్నాయని తెలిపారు. విభజన హామీలు అమలుకు నోచుకోలేదని, వీటి గురించి వెనుకబడిన ప్రాంతాల నుండి ఎంపికైన 12 మంది ఎంపీలు ఉన్నప్పటికీ అసెంబ్లీలో 72 మంది ఎమ్మెల్యేలు ఉండి కూడా ఈ ప్రాంత వెనుకబాటుతనంపై అడిగే నాథుడే లేడని చెప్పారు. పాలకులు అమరావతి, పోలవరం, గోదావరి, పెనకచర్ల ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ హంద్రీ నీవా, వెలుగోడు, గాలేరి నగరి, సోమశిల, అన్నమయ్య లాంటి ప్రాజెక్టులపై ఏ మాత్రం లేదన్నారు. లక్షల ఎకరాలు సాగుకు యోగ్యమైన భూములు ఉన్నప్పటికీ వీటికి చుక్క నీరు లేకుండా చేస్తున్నారని, ఆ కారణంతో నిరుద్యోగం పెరిగి రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటన్నింటిని సమగ్రంగా చర్చించి భవిష్యత్తు పోరాటాల్ని నిర్వహించాలని రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల మేధావులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, హిందూపురం అధ్యక్షులు కెబీ శంకరయ్య, జై భీమ్ రావు పార్టీ నాగరాజు, కెవిపిఎస్ కిరణ్, అశ్వర్థ, హనుమంతప్ప, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి -- మీ ప్రాణాలను కాపాడుకోండిలి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్

- మీ తలకి రక్షణ అంటే మీ కుటుంబానికి భద్రత ● మీ జీవితం విలువైనదని తెలుసుకోండిలి చిన్నపిల్లలకు బైకులు ఇవ్వకండి
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్
- ధర్మవరంలో పట్టణంలో హెల్మెట్ వాడకం పై రవాణా అధికారులతో కలిసి అవగాహన బైక్ ర్యాలీ పాల్గొన్న జిల్లా ఎస్పీ

ప్రజా భూమి, ధర్మవరం




మీ జీవితం ఎంతో విలువైనదని హెల్మెట్ ధరించండి ...మీ ప్రాణాలను కాపాడుకోండి అంటూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పిలుపు నిచ్చారు. ధర్మవరం పట్టణంలో బుధవారం హెల్మెట్ వాడకం పై జిల్లా పోలీస్ శాఖ మరియు జిల్లా రవాణా అధికారులతో కలిసి పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర బైకు ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది, రవాణా శాఖ అధికారులతో కలిసి హెల్మెట్ ధరించి బైకు ర్యాలీ చేపట్టారు.



ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలతో సమావేశమైన జిల్లా ఎస్పీ గారు రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. 2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 555,రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా, అందులో 190 ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని తెలిపారు. ఈ 190 ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 120, మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు. హెల్మెట్ లేకపోవడమే అనేక ప్రాణ నష్టాలకు కారణం అని చాలా వరకు రోడ్డు ప్రమాదాల్లో మృతికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని ఎస్పీ స్పష్టం చేశారు. భవిష్యత్తులో హెల్మెట్ను తప్పనిసరి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ముందుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు సూచించారు. వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. వేగం కంటే క్షేమమే ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు ఆలోచించాలని, జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని ఎస్పీ తెలిపారు. ' హెల్మెట్ ధరించండి -- మీ కుటుంబానికి భద్రత కల్పించండి ' అని ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్, ఆర్టీవో రాణి ,సి ఐ లు రెడ్డప్ప, సునీత, శ్రీధర్, శివరాముడు ,ధర్మవరం సబ్ డివిజన్లోని ఎస్ఐలు రవాణా శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ధర్మవరం నియోజకవర్గం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నిరంతరం ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయ నాయకత్వం, అలాగే ప్రజాసేవను ప్రతిబింబించేలా ఈ 2026 క్యాలెండర్ను రూపొందించడం జరిగిందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని వారి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రతి గడపకు చేరవేసే బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బీజేపీ నాయకులు కొండయ్య, రామ్మోహన్, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, గంగాధర్, చింతల మొరుసు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు కొంతమందికి ఖాతాలలో జమ కాని డబ్బులు

- కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
- ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

ప్రభుత్వం ఉల్లి రైతులకు ఎకరాకు 20,000 రూ. వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు తప్ప ఆ డబ్బులు కొంతమందికే జమ అయ్యాయని, మిగతా వారికి ఎక్కడని, ఇచ్చిన హామీలు నెరవేర్చ డంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంధకారంలో ఉందని,అభివృద్ధి, సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 19 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవే ర్చలేకపోవడంతో రాష్ట్రంలో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఉల్లికి డబ్బులు కొంతమంది రైతులకు మాత్రమే పడిందని, మిగతా వారికి పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. కూటమి కుట్రలను తెప్పికొట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.



# దయచేసి... హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయండి

## -రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ ర్యాలీని ప్రారంభించిన ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు

ప్రజాభూమి,పులివెందుల



ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు దయచేసి హెల్మెట్, కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించి నడపాలని జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు, పులివెందుల డి. ఎస్. పి మురళి నాయక్ వాహనదారులను కోరారు. బుధవారం 37వ జాతీయ రహదారి దినోత్సవాల్లో భాగంగా పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్ వద్ద కడప జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు, పులివెందుల డిఎస్పి మురళి నాయక్, ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్, ఆర్ అండ్ బి మాధవి,డి ఈ శ్రీధర్ రెడ్డి,అర్బన్ సీఐ సీతారామి రెడ్డి, రూరల్ సీఐ వి రమణ, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ పులివెందుల పూలంగళ్ళ సర్కిల్ వద్ద నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం, బోలె వార్డ్, పాత బస్టాండ్ నుంచి తిరిగి పూల అంగళ్ల వరకు చేరుకుంది.అనంతరం వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వలన దాదాపు 351 మంది మరణించా రని అందులో 198 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృతి చెందారని వారు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను పాటించి ఉంటే వారందరూ బ్రతికేవారు కదా అని వారన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహిస్తూ వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చన్నారు.ముఖ్యంగా వాహనదారులకు లైసెన్సు లు కలిగి ఉండాలని వారు తెలియజేశా రు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరిస్తున్నామని, నెలకు రవాణా శాఖ అధికారులు 500, పోలీస్ అధికారులు దాదాపు మూడు వేల మందికి జరిమానాలు కూడా విధించడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించి ప్రమాదాలను నివారించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిమోతి,చంద్రశేఖర్, రంగారావు, తిరుపా ల్ నాయక్, మద్దిలేటి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

- ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్
- ప్రజా దర్బార్ లో బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలో ని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. రాష్ట్రంలోవైకాపా పని అయిపోయిందని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పులివెందుల నియోజకవర్గం లో ఇప్పటికే చాలాచోట్ల వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయన్నా రు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, మల్లికార్జున రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారిభాస్కర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ మాట బేఖాతర్ చేస్తున్న యురేనియం అధికారులు

- టైలింగ్ పాండ్ ఎత్తు పెంచమని చెప్పి పెంచుతున్న అధికారులు
- మాకు న్యాయం చేయండి - బీటెక్ రవి ని కలిసిన గ్రామ ప్రజలు

ప్రజాభూమి,పులివెందుల



యురేనియం అధికారులు గతంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలో టైలింగ్ పాండ్ ఎత్తు పెంచే పనులు జరగవు అని చెప్పి ఆయన మాటలను బేఖాతర్ టైలింగ్ పాండ్ ను నాలుగు కిలోమీటర్ల దూరం వరకు దాదాపు మీటర్ పైన పెంచుతున్నారని కేకే కొట్టాల గ్రామ ప్రజలు బుధవారం టిడిపి కార్యాల యంలో టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)ని కలసి 30,లక్ష్యల రూపాయల మరమ్మత్తుల పని మాత్రమే చేయాలి అని కలెక్టర్ చెప్పడం గతంలో చెప్పడం జరిగిందని, కానీ కలెక్టర్ మాటను లెక్కచేయకుండా మరమ్మత్తుల పేరుతో రైతులను అధికారులను కలెక్టర్ ను మభ్యపెట్టి మోసగించి ఏ ఈ ఆర్ బి నామ్స్ క్వాంటం లెవెల్ 380 మీటర్స్ రీచ్ దాటి దౌర్జన్యంగా ఎత్తుపెంచుతున్నారు అనే బిటెక్ రవికి మొరపెట్టుకున్నారు. ఒకసారి అక్కడికి వచ్చి పరిశీలించి మాకు న్యాయం చేయాలని ఆయనను కోరారు. వెంటనే ఆయన స్పందిస్తూ యురేనియం అధికారులతో చరవాణిలో మాట్లాడు తూ కలెక్టర్ చెప్పినా మీరు వినకుండా ఎత్తును ఎందుకు పెంచుతున్నారని వారిని ప్రశ్నించారు. వెంటనే మీ ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించాలని వారికి తెలిపారు. యురేనియం అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హాజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శివ నారాయణ శర్మ

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి

అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్గా శివ నారాయణ శర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు.



ఈ సందర్భంగా ముందుగా నూతన సంయుక్త కలెక్టర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గౌరవ పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ తో పలు విషయాలు చర్చించారు. అనంతరం వేద పండితులు వేదమం ాలతో ఛాంబర్ లోకి ఆహ్వానం పలకగా నూతన సంయుక్త కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ....గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, అధికారుల సహకారంతో అన్నమయ్య జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు. నూతన సంయుక్త కలెక్టర్ ను మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర మధుసూదనరావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నాసిరకం అరటి మొక్కలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## దిగుబడి రాని అరటి పంటను పరిశీలించిన ఎంపీ కంపెనీ వారితో మాట్లాడిన ఎంపి అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



లింగాల మండలం దిగువపల్లి గ్రామంలో బుధవా రం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరటి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు రైతులు టిష్యూ కల్చర్తో అరటి పంటలో దిగుబడి రావడం లేదని ఆయనకు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఎంపీ అరటి పంటను చూసి టిష్యూ కల్చర్ కంపెనీ వారితో చరవాణిలో మాట్లాడారు. ఈ సందర్భంగా అరటి రైతులు నష్టపోకుండా పంట నష్టపరిహారం అందించాలని ఆయన వారిని కోరారు. ప్రభుత్వం ఇలాంటి కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతులకు నాసిరకం మొక్కలు ఇవ్వడంతో వారి శ్రమ వృధా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అతికారి వెంకటయ్య మరణం తీరనిలోటు

ప్రజాభూమి:- సిద్దవటం



జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్య అకస్మాత్తుగా మరణించ డంతో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణంతో కుటుంబం ఒక్కసారిగా షాకుకు గురైంది. కుటుంబ సభ్యులు మంగళవారం వెంకటయ్య అంత్యక్రియలు సిద్దవటంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోదరులు రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి క్రిష్ణ, కుమారుడు రాజంపేట నియెజకవర్గ ఇంచార్జ్ అతికారి దినేష్లు బుధవారం మాట్లాడుతూ నియెజక వర్గంలో వెంకటయ్య లేని లోటు స్పష్టంగా కనబడుతుందని ఆయన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని నిరుపేదలకు, నిస్సహాయకులకు, కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా వెంటనే ఆదుకుని అండగా నిలిచే ఏకైక నాయకుడని ఆయన స్ఫూర్తితోనే మేము రాజకీయాలలో కొనసాగుతున్నామని తెలిపారు. ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవణ్ కళ్యాణ్ సానుభూతి వ్యక్తం చేశారని, ఆయన పార్టీకి చేసిన సేవలకు గాను పలువురు మంత్రులు మాజీ మంత్రులు ఎం.యల్.ఏ లు, ఇంచార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. వెంకటయ్య లేని లోటు తీరలేనిదని సోదరుడు క్రిష్ణ, కుమారుడు దినేష్ గుర్తు చేశారు.

# వారంతపు సంతను వినియట్టగించుకోండి

ప్రజాభూమి, సిద్ధవటం



రైతులు పండించిన కూరగాయలు చిరుధాన్యాలు రైతులు నేరుగా విక్రయించేందుకు వారపు సంత ఏర్పాటు చేశామని డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో బుధవారం రైతులు పండించిన కూరగాయలు, విక్రయించేందుకు వారపు సంత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు కొనుగోలు చేసేందుకు ఉన్నత అధికారుల ఆదేశాలతో సంత ఏర్పాటు చేశామని రైతులు పండించిన కూరగాయలు ఆకుకూరలు చిరు ధాన్యాలు , వివిధ రకాల సరుకులు ప్రతి ఒక్కటి గృహ వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని ఇకపై ప్రతి బుధవారం సంత ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, మెహతాబ్ యాస్మిన్, జూనియర్ అసిస్టెంట్, సుజాత, మండల జనసేన పార్టీ నేత షేక్ మహబూబ్ బాషా పలువురు రైతులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో అరటిపంటను నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

## అరటి వంట నష్ట ప్రమాద తీవ్రతను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్తాం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండల పరిధిలోని మోట్నూతలపల్లె గ్రామంలో అరటి పంట ప్రమాదంలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, పంట ప్రమాద తీవ్రతను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తామని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమారెడ్డి పేర్కొన్నారు. బుధవా రం మోట్నూతలపల్లి గ్రామంలో అరటి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో 8000 అరటి చెట్లు, డ్రిప్పు పరికరాలు మరియు సబర్సబుల్ మోటర్ వస్తువులు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం వలన రైతులు రామచంద్రుడు మరియు బీమ్లా నాయకులు ఒక అరటి పంట చేతికి వచ్చిన తర్వాత సుమారు 8 లక్షల రూపాయలు నష్టపోవడం బాధాకరమని అగ్ని ప్రమాద పంట నష్ట తీవ్రతను రాష్ట్ర ఇంచార్జ్ వైయస్ షర్మిల రెడ్డి, తులసి రెడ్డి, విజయ జ్యోతిల దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరపున ఆదుకునే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతాంగం పాల్గొన్నారు.

# తెలుగుదేశం పాలనలో తెలుగు భాషకు చంద్రగ్రహణం

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ:

తెలుగుదేశం పాలనలో రాష్ట్రంలో తెలుగు భాషకు చంద్రగ్రహణం పట్టడం అత్యంత దురదృష్టకరం, శోచనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ జారీ చేసిన జీవో 85 ను, ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తూ ఉండడం మరింత దురదృష్టకరం, శోచనీయం అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మధురమైన మన మాతృభాష తెలుగు భాష అనతి కాలములోనే మృతభాషగా మారుతుందన్నారు. దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాషకు ఈ దుస్థితి రావడం విడ్డూరం. స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగు భాష, తెలుగు జాతి, తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు.అటువంటి తెలుగుదేశం పాలనలో తెలుగు భాషకు ఈ దుర్గతి రావడం అత్యంత విచారకరమని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం జారీచేసిన జీవో 85ను కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలలో ఉద్యోగాలలో రెండు శాతం వెయిటేజ్ మార్కులు కలపాలని కాంగ్రెస్ పార్టీ తరపున తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, నాగరాజు, నామ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 22 జనవరి 2025

## ఇల్లు దగ్ధం బాధితులకు ఆర్థిక చేయూత అందించిన టిడిపి నేతలు



ప్రజాభూమి ప్రతినిధి కేవీపీ పురం

కే వి బి పురం మండలంలోని అంజూరు ఎస్సీ కాలనీలో విద్యుత్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైన కాటయ్య కుటుంబానికి టిడిపి నేతలు 20,000 ఆర్థిక సాయం



అందించారు. అదేవిధంగా గ్యాస్ స్టవ్ నిత్యవసర వస్తువులు అందించారు. ప్రభుత్వ హౌసింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చేరుకుని తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి నేతృత్వంలో తిమ్మసముద్రం కల్లూరు వచ్చేయ కండ్రిగ నుంచి ఇంచుమించు 100 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మునస్వామి యాదవ్ తిరుపతికి పార్లమెంట్ అధ్యక్షులు సింగల్ విండూ చైర్మన్ ప్రకాష్ నాయుడు గోవర్ధన్ యాదవ్ వెంకట కిష్టయ్య మునికృష్ణ సుమన్ చంద్ర హరి అఖిల్ సోము తదితరులు పాల్గొన్నారు

## జగన్ ను కలిసిన చెవిరెడ్డి కుమారులు



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

మాజీ ముఖ్యమంత్రి, వైఎసర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలు,



స్థితిగతులపై వివరించారు. అనంతరం అక్రమ మద్యం కేసులో అరెస్టై 218 రోజులుగా జైలులో ఉన్న చెవిరెడ్డి ఆరోగ్యం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. చివరగా చెవిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ చంద్రగిరి నియోజక వర్గంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై చేస్తున్న పోరాటాలు తాను చూస్తున్నానని స్వయంగా చెప్పిన వైఎస్ జగన్ సంతృప్తి వ్యక్తం చేస్తూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. కష్టాలు ఎంతో కాలం నిలబడవని, త్వరలో మంచి రోజులు వస్తాయని భుజం తట్టి వారిని ప్రోత్సహించారు.

## దోమలతో జనాలు అవస్థలు.. పట్టించుకోని అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

ఒకవైపు చలిపులి వణికిస్తుండగా మరోవైపు దోమల దాడి బెంబేలెత్తిస్తోంది. శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధులకు తోడు జ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయి. దోమల దండయాత్రతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిశుభ్రతతో ఎక్కడికక్కడ పారిశుధ్యం అధ్వానంగా మారింది. పారిశుధ్య నివారణ చర్యలు తూతూమంత్రంగా జరుగుతుండటంతో ఎక్కడికక్కడ అపరిశుభ్రత తాండవిస్తోంది. వాతావరణంలో మార్పులకు తోడు దోమల దాడితో ప్రబలుతున్న జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రుళ్లే కాదు. పగలు కూడా దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమల స్వైర విహారంతో ఆరుబయట సైతం నిల్చోలేని పరిస్థితి నెలకొందని దోమల నివారణకు కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగు కాల్వలను శుభ్రపరచకపోవడం, వాటిల్లో చెత్త చెదారం తొలగించకపోవడం, ఫాగింగ్ చేపట్టకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇంకనైనా మునిసిపల్ కమిషనర్, అధికారులు, వైద్యాధికారులు ఇతర సిబ్బంది పట్టణంలోనే వార్డులో పర్యటించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు...

## దోర్నగంబాల, గంగుడుపల్లిలో అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర.

**- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**- గ్రామాలు సుభిక్షంగా ఉండటవే గ్రామదేవతల అభయం**



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి.

చంద్రగిరి మండలం, దోర్నగంబాల, గంగుడుపల్లి గ్రామ పంచాయతీలో నడివీధి గంగమ్మ తల్లి జాతర బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తులందరూ ఏకమై భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే నానికి గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, యువత ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో ఎదురేగి స్వాగతించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే తలపాగా చుట్టి మేల తాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య టపాకాయలు కాలుస్తూ అమ్మవారికి సమర్పించే పవిత్ర 'సారె'ను ఎమ్మెల్యే తలపై పెట్టుకుని వూరేగింపుగా నడివీధి గంగమ్మ తల్లి ఆలయం వద్దకు తీసుకువచ్చారు.

## ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెవిబి పురం నందు ఆడపిల్లలకు కరాటేలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ తెలియజేశారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలందరికీ కరాటే నందు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆడపిల్లలు అనేక సందర్భాలలో ఒంటరిగా తిరగాల్సిన పరిస్థితులలో, వారికి ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడం ఎలాగో శిక్షణనిచ్చారు. ఒంటరిగా ఉన్నప్పుడు మరియు వేధింపులను ఎదుర్కోవాల్సిన పరిస్థితుల్లో అమ్మాయిలు ఎలా ప్రవర్తించాలి, తమను తాను ఎలా రక్షించుకోవాలి అని నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ దేవా, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# రథ సప్తమిని విజయవంతం చేయండి: టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన స్ఫూర్తితో జనవరి 25వ తేదిన జరగనున్న రథ సప్తమిని కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో బుధవారం ఉదయం ఆయన టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా మరియు టీటీడీ అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మరియు పోలీసు, టీటీడీ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయడం వల్లే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామన్నారు. తద్వారా భక్తులు సంతృప్తి పడేలా సౌకర్యవంతమైన దర్శనం, మెరుగైన సదుపాయాలు కల్పించామని తెలిపారు. రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతకు పెద్ద పీట వేయాలని, టీటీడీ భద్రత విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి క్రమశిక్షణతో భక్తులకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని కోరారు. రథ సప్తమి రోజున భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనంగా 5 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ గా నిల్వ ఉంచుకోవాలన్నారు. పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు, టీటీడీ భద్రత సిబ్బంది సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ముందస్తుగా స్వామివారి వాహనాలను తనిఖీ చేసి అవసరమైన ఫిట్ నెస్ సర్టిఫికెట్‌ను తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వాటర్ పైపు లైన్లు, మరుగు దొడ్లు, బ్యారికేడ్లు, తదితర ఏర్పాట్లను ముందస్తుగా తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరిణి పరిశీలించి చక్రస్నానం సందర్భంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చక్రస్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్యాలరీల్లోనూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని ఆరోగ్యం విభాగం అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనం ముందు వాహన ప్రాముఖ్యతను తెలియజేసేలా వ్యాఖ్యాతలను నియమించాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. సూర్యప్రభ వాహనం ముందు టీటీడీ బాల మందిరం విద్యార్థులతో ఆదిత్య హృదయం పఠనం చేయాలని కోరారు. నినివాహన సేవల వివరాలునినితెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) - సూర్యప్రభ వాహనం. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు - చిన్నశేష వాహనం. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు - గరుడ వాహనం. మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు - హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు - చక్రస్నానం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు - కల్పవృక్ష వాహనం. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు - సర్వభూపాల వాహనం. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు - చంద్రప్రభ వాహనం.నినిఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దునినికల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు. ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు. తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు అని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ మౌర్య, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, టీటీడీ, జిల్లా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరినియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పులివర్తి నానితోనే సాధ్యం



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (అమరనాథ్) - తిరుపతి

ఎందరో నాయకులు మారుతున్నారు, కానీ ప్రజలకు ఏమివాలి అని అలోచించి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్న నాయకులు ఎమ్మెల్యే నాని చంద్రగిరి ఇప్పుడు వినిపిస్తున్నా మాటలు.అందుకు సాక్ష్యాలుగా ఇంతకు ముందు ఏ నాయకుడు ఆలోచన చేయని రీతిలో దేవాలయాల నిర్మాణం. ప్రజలు ఎక్కువగా దేవుళ్ళను నమ్ముతారు, ఆ దేవుళ్ళ గుళ్ళను నిర్మాణం చేయడం మన బాధ్యత అనే సంకల్పం తో నియోజకవర్గం లో ప్రధాన ఆలయాల నిర్మాణం జరుగుతుంది. అంతేకాకుండా రైతులకు సాగునీరు, త్రాగునీరు అవసరం దాని కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి నియోజకవర్గానికి నీటిని తెస్తున్నారు.నియోజకవర్గంలో ఎక్కువ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు, వారికి ఉపాధిహామీ పథకంలో ఏ నియోజకవర్గం లో లేని విదంగా క్యాటిల్ షెడ్స్ ఇచ్చారు. బ్యాంక్ ల ద్వారా అవకాశం ఉన్నవారికి సబ్సిడీ ఋణాలు మంజూరు చేయిస్తున్నారు. ఎప్పటి నుంచో పట్టించుకోని చాలా రోడ్డు లు రహదారులు వేసి ప్రజలఇబ్బందులను తొలగిస్తున్నారు. ప్రతి గ్రామం లో సిసి రోడ్లు వేస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా సిఎమ్ రిలీఫ్ ఫండ్ ఇది ఇంతవరకు ఏ నాయకుడు చేయని విదంగా లక్షల రూపాయలు మంజూరు చేయిస్తున్నారు. నియోజకవర్గంలో ఏనుగులతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయించారు. నియోజకవర్గంలో ఎక్కడ నీటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కారం చేస్తున్నారు. ప్రతి నెల ప్రతిమండలం పర్యటన చేస్తూ ప్రజలసమస్యలు వింటూ అవకాశం ఉన్నంత వరకు పరిష్కారం చేస్తున్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తూ వీలైనంత వరకు రెవెన్యూ సమస్యల పరిస్కారం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి కి మారు పేరు పులివర్తి నాని అని చెప్పవచ్చు ఇప్పుడు చంద్రగిరి నియోజకవర్గంలో నలుగురు ఒక దగ్గర కలిస్తే వినబడుతున్నా మాటలు. ఇవి వాస్తవాలు అంటూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పులివర్తినాని అని చంద్రగిరి నియోజక వర్గం ప్రజలు,నాయకులు ఎమ్మెల్యే పై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# బాల్య వివాహా విముక్తి రథం - ప్రారంభ కార్యక్రమానికి మద్దతు





ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట

భారత ప్రభుత్వము మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కలసి ప్రారంభించిన 100 రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్లో భాగంగా.. బాల్య వివాహ రహిత భారతదేశాన్ని తీర్చిదిద్దే మహత్తర లక్ష్యంతో తిరుపతి జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాల అధిక ప్రబలత ఉన్న గ్రామాలకు చేరుకొని తీవ్రంగా కాలపరిమితితో కూడిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రగతి సంస్థ "బాల్య వివాహాల విముక్తి రథం కార్యక్రమాన్ని ప్రారంభించుడమైనది. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి రేణిగుంట సీఐ జయచంద్ర, ఎస్సై ధర్మారెడ్డి, యం ఈ.ఓ. రంగనాదం, డిప్యూటీ తహసిల్దార్, రేణిగుంట సర్పంచ్ నగేష్, గుత్తువారిపల్లి సర్పంచ్ మంజుల సంతకాలు పెట్టి వారి యొక్క మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళుతున్నటువంటి ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి.రమణ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను ఉద్దేశించి సిఐ జయచంద్ర మాట్లాడుతూ.. సమాజంలో ఆడపిల్లల పైన జరుగుతున్న అఘాయిత్యాలలో బాల్య వివాహమనేది ఒకటి. బాల్య వివాహాల వలన పిల్లల యొక్క బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా వారి జీవితంలో మానసిక ఒత్తిడిలకు లోనువుతారన్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థల ద్వారా జరుగుతున్నటువంటి ఇలాంటి అవగాహన కార్యక్రమాల వల్ల ప్రజల్లో మరియు పిల్లలలో కూడా బాల్య వివాహాల పైన అవగాహన పెరిగి జరగబోయే రోజుల్లో బాల్య వివాహాలు లేకుండా చేయడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఆపడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన వారి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ, జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి, జయలక్ష్మి కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ కోటయ్య, లత. తదితరులు పాల్గొన్నారు...

## పఠాన్ ఫరీద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ తండ్రి పఠాన్ కాలేషా ఇటీవల ఆకస్మిక మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి నివాసానికి



వెళ్లి ఫరీద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాలేషా చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ తాను ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గోరా, ఫజల్, గోపూర్, మహబూబ్ బాషా, జుమేల్షా, శంకర్, తమీన్, ఉస్మాన్, షబీర్, జిలానీ బాషా, అమన్, ఖాదర్, మీర్జావలి, జాఫర్, ఉస్మాన్, యూసఫ్, గౌస్ బాషా, షఫీ, రియాజ్, బిలాల్, బాబులా, అబ్బు,షరీఫ్, జయశ్యామ్ రాయల్, మున్నా రాయల్, శ్రీవారి సురేష్, శివకుమార్ యాదవ్, ఎల్.ఐ.సి చంద్ర, జీవీకే రెడ్డి, జయకృష్ణ రెడ్డి తదితర ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి గ్రామీణ మండలం చర్లపాలెం గ్రామ సచివాలయం నందు కోకా కోలా మరియు వై ఫోర్ డి ఫౌండేషన్



సహకారంతో ఉచిత వైద్య చికిత్స శిబిరం రేపు అనగా 22 వ తేది గురువారం జరుగుతుంది ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటికి సంబంధించి సమస్యలు ఉన్న మహిళలకు గైనిక్ సంబంధించి సమస్యలకు మరియు అందరికీ జనరల్ మెడిసిన్ సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని మందులు పంపిణీ చేయబడతాయని కావున చల్లపాలెం మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులందరూ ఈ చక్కటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకుని ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్దాల రవిబాబు తెలియజేసినారు...

## గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ

**-నేతల ఇంటి ఆత్మీయ విందుకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**-యువతలో ఉత్సాహం నింపిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

చంద్రగిరి మండలం దోర్నకంబాల, గంగుడుపల్లి గ్రామాల్లో జరిగిన గంగమ్మ జాతరకు చెవిరెడ్డి కుమారులు బుధవారం సారె సమర్పణ చేశారు. ముందుగా దోర్నకంబాల గ్రామంలో సారె సమర్పణ



చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ తరువాత గంగుడుపల్లి గ్రామంలోని గంగమ్మకు సారెను సమర్పించారు.

**ఉత్సాహంగా.. ఉల్లాసంగా..**

గంగమ్మ జాతరలో భాగంగా ఆయా గ్రామాల్లోని నేతల ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇచ్చిన ఆత్మీయ విందు స్వీకరించారు. గ్రామంలోని యువత సెల్ఫీలు తీసుకుంటూ హడావుడి చేశారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి యువకులతో సరదాగా మాట్లాడుతూ గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలుపుతూ వారిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లు ప్రస్తుతం రవాణా కార్యాలయంలో చేసుకోండి

**-జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలోని రవాణా వాహనాలకు ఫిట్‌నెస్ కల్పించే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పడే వరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లోనే కొనసాగుతుంది అని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ వివరాలు తెలుపుతూ ప్రస్తుత వాహన సాఫ్ట్‌వేర్‌లో ఈ వెసులుబాటు కల్పించబడిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రవాణా వాహనాలు ప్రస్తుత ఫిట్‌నెస్ ప్రక్రియ ప్రకారమే తనిఖీలకు సంబంధిత కార్యాలయాలకు తీసుకువెళ్లవచ్చన్నారు. తిరుపతి జిల్లాలో ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ శ్రీకాళహస్తి రూరల్ మండలం, రాచగన్నేరి గ్రామంలో మార్చి నుంచి పూర్తి స్థాయిలో నిర్వహణకు సిద్ధమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాహనదారుల ఇబ్బందులను గమనించి, పలు ప్రతిపాదనల తర్వాత పాత పద్ధతిలోనే వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రాలు (ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు) ఇచ్చే అనుమతి ఇచ్చిందన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వాహనదారుల వినతి పత్రాన్ని ప్రభుత్వానికి సమరపించడంపై పలు ట్రావెల్ యాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేశాయన్నారు.

# మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ సమావేశం

### ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేయండి

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ చైర్మన్ గౌరు చరితారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ మహిళలు, పిల్లలు, వికలాంగులు వృద్ధుల సంక్షేమ కమిటీ చైర్మన్ గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు వృద్ధుల సంక్షేమంపై అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పురోగతి పై శాసన సభ డిప్యూటీ సెక్రటరీ ఆర్ వనిత రాణి, జిల్లా కలెక్టర్. డా వెంకటేశ్వర్, కమిటీ సభ్యులతో కలసి ఛైర్మన్ సమీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను కమిటీకి సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు, మహిళల భద్రత, పోషణ పథకాలు, గర్భిణీ మహిళలు




మరియు బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న హింస నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు. పిల్లల సంక్షేమంలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల సంరక్షణ గృహాల నిర్వహణ, విద్యా–ఆరోగ్య సేవల నాణ్యత పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి బాలుడు విద్య, ఆరోగ్యం పొందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని కమిటీ ఆదేశించింది. వికలాంగుల సంక్షేమానికి సంబంధించి దివ్యాంగుల పింఛన్లు, ఉపకరణాల పంపిణీ, విద్యా మరియు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ భవనాలు దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించి వృద్ధాప్య పింఛన్లు, ఆరోగ్య సేవలు, వృద్ధాశ్రమాల నిర్వహణ, సామాజిక భద్రతా చర్యల అమలుపై కమిటీ సభ్యులు అధికారులతో చర్చించారు. వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణతో కూడిన సేవలు అందేలా చర్యలు మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకతతో సమర్థవంతంగా అమలు చేస్తూ లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత చురుకుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శాసనసభ కమిటీ సభ్యులు పల్లె సింధూర రెడ్డి, లోకం నాగమాధవి, వరపుల సత్యప్రభ, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ రెడ్డి, కల్పలత, మధుసూదన్, డిఆర్ఓ జి నర్సింహులు, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. వినోద్ కుమార్, ఐసిడిఎస్ అధికారిని వసంతబాయి, సోషల్ వెల్ఫేర్ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజా సోము, బీసీ వెల్ఫేర్ డిడి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చెన్నారెడ్డి, డిఆర్డిఏ పిడి ప్రభావతి, మెప్మా పిడి ఇఫ్రామ్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్మన్ పాత్రికేయులతో మాట్లాడుతూ కమిటీ ఏర్పాటైన తర్వాత తొలి సమావేశం ఆధ్యాత్మిక పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో నిరహించాలని అనుకున్నామని తెలిపారు. తిరుపతి జిల్లాలో విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫర్ శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును సుదీర్ఘంగా సమీక్షించామన్నారు. తిరుపతి జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు తీరు సంతృప్తికరంగా ఉందన్నారు. కమిటీ సమావేశం సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులకు సంబంధించి సి.ఎస్.ఆర్ ఇతరత్రా నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లలకు, మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వృద్ధాశ్రమాల ద్వారా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళితే మెరుగైన ఫలితాలను ఆశించవచ్చన్నారు. రా(ష్టాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చి ముందుకెళుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా కమిటీలో ఉన్న వారు కృషి చేస్తున్నామని తెలిపారు.

# బీఎస్పీ పార్టీ బలోపేతానికి కార్యాచరణ

- అమరావతి హోటల్‌లో సమీక్ష సమావేశానికి విస్తృత పిలుపు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంపూర్ణ మద్దతు
- అయ్యవారిపాలెంలో ప్రజలను కలిసి కరపత్రాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు



నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ, బీఎస్పీ పార్టీ కార్యకలాపాలు రోజు రోజుకీ వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో గూడూరు, చిల్లకూరు మండల పరిధిలోని రైటర్ సత్యం వద్ద అమరావతి హోటల్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గూడూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం బీఎస్పీ పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశానికి గూడూరు నియోజకవర్గానికి చెందిన కమిటీ ఫుల్ బాడీ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని మండల కమిటీలు, బూత్ కమిటీలు, సెక్టార్ కమిటీలు నియామకం జరగనున్న నేపథ్యంలో పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, నాయకుడు బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుండి బలంగా నిర్మించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. అయ్యవారిపాలెంలో ప్రజలను కలిసిన బీఎస్పీ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తి మద్దతు హామీ. ఈ సందర్భంగా గూడూరు పట్టణ పరిధిలోని అయ్యవారిపాలెం గ్రామానికి చెందిన ప్రజలను బీఎస్పీ నాయకులు ప్రత్యక్షంగా కలిసి గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చగా వాటి పరిష్కారం కోసం బీఎస్పీ పార్టీ ముందుండి పోరాడుతుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ స్థాయి నుండి మండల, జిల్లా స్థాయివరకు పోటీ చేసే అభ్యర్థులకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా..ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు ఎవరైనా సరే ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పం ఉన్నవారు ముందుకు రావాలని వారికి బీఎస్పీ పార్టీ అండగా నిలుస్తుందని ప్రకటించారు. ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటమే బీఎస్పీ విధానం అని పేదలు, బలహీన వర్గాలకు న్యాయం చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలిచి అవసరమైతే ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారం సాధిస్తామని వారు తెలిపారు. రాబోయే ఎన్నికల పై అవగాహన, కరపత్రాల పంపిణీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో అవగాహన పెంచే విధంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కరపత్రాల ద్వారా బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలు ప్రజల హక్కుల పరిరక్షణ పై పార్టీ వైఖరి సామాజిక న్యాయం పట్ల పార్టీ నిబద్ధత బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ చేపట్టే కార్యక్రమాలు అన్న అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందిందని నాయకులు తెలిపారు. ప్రజల కోసం పోరాటమే మా లక్ష్యం, బీఎస్పీ నేతలు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బీఎస్పీ పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని ఇది పేదల స్వరం, బలహీన వర్గాల ఆశాకిరణమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి తమ మద్దతు ప్రకటించారు. గూడూరు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జ మిజూరు.సుబ్రమణ్యం, ఎల్వి సుబ్బయ్య గూడూరు పట్టణ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరాజు, రాష్ట్ర బీఎస్పీ పార్టీ కార్యదర్శి నాశిన.భాస్కర్ గౌడ్, డి.లక్ష్మయ్య, కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసం పై దృష్టి

### ఎంఈఓ ముని.సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జరిగిన జీవశాస్త్ర పరీక్షను మండల విద్యాశాఖ అధికారి ఎ.మునిసుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు, సమాధాన పత్రాల రాయడం తదితర అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్ష రాయాలని సూచించారు. 100 రోజుల కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యాస సామర్థ్యం మెరుగుపడుతోందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు...

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్

### పిచ్చాటూరులో ఎస్సై బీ. రాఘవేంద్ర స్పెషల్ డ్రైవ్

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిచ్చాటూరులో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పట్టణ పరిధిలో ఎస్సై బీ. రాఘవేంద్ర నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురిని పోలీసులు గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశారు నిందితులను న్యాయస్థానానికి హాజరు పరిచిన అనంతరం, సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి విచారణ చేపట్టారు. విచారణ ముగింపులో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. దీంతో మొత్తం రూ.50,000 జరిమానా వసూలైంది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగే ప్రమాదం ఉందని, ఇటువంటి నిర్లక్ష్యానికి ఏమాత్రం సహనం ఉండదని ఎస్సై బీ. రాఘవేంద్ర స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల భద్రతే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని తెలిపారు. మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు ఆయన సూచించారు.

# కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన బొజ్జల బృందమ్మ. రిషిత రెడ్డి

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు





తిరుపతి జిల్లా తొట్టంబేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మరియు సీనియర్ నాయకులు రావిళ్ళ మునిరాజ నాయుడు మాతృమూర్తి, స్వర్గీయ రావిళ్ళ కాంతమ్మ ఇటీవల శివైక్యం చెందిన సంగతి తెలిసిందే. శ్రీకాళహస్తిలో జరిగిన ఆమె వైకుంఠ సమారాధన కార్యక్రమానికి బొజ్జల.రిషిత రెడ్డి బొజ్జల.బృందమ్మ విచ్చేసి కాంతమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునిరాజ నాయుడుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్. మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు, గాలి.మురళి నాయుడు, పట్టణ అధ్యక్షులు విజయకుమార్. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు బొజ్జల కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# జీ రామ్ జీతో ఏటా వేల కోట్ల భారం -సీపీఎం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




మాహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జీ రామ్ జీగా మార్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలపై ఏటా వేల కోట్ల భారం పడనుందని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీరామ్ జీకి వ్యతిరేకంగా బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీపీఎం శ్రేణులు నిరసన తెలిపాయి. మోడీ ప్రభుత్వం అమలుపరుస్తున్న నల్ల చట్టాలతో కార్మిక, కర్షక, పేదవర్గాల ఉపాధి ప్రమాదంలో పడిందన్నారు. పేదల సంక్షేమాన్ని రాష్ట్రాలకు వదిలి కేంద్రం పారిపోయే ఎత్తుగడలోఇదొక భాగమని మణి విమర్శించారు. ఫలితంగా ఇప్పటికే అప్పులు ఊబిలో కూరుకుపోయిన పలు రాష్ట్రాలు ఉపాధి భారాన్ని మోయలేక జీ రామ్ జీకి రామ్ రామ్ పాడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏపీకి ఏటా రూ. 6 వేల కోట్ల భారం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే జీ రామ్ జీ పై వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, కుమార్, ఈశ్వరయ్య, గురునాధం, రాజా, మనోహర్, ఉస్మాన్ బాషా తదితరులు పాల్గొన్నారు...

# నేషనల్ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో.. సత్తా చాటిన ది స్కూల్ విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీ కాళహస్తి టౌన్

నేషనల్ ఒలంపియాడ్ ఫౌండేషన్, న్యూ ఢిల్లీ వారిచే గత నెలలో నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్ పోటీ పరీక్షలో పట్టణంలోని ది స్కూల్ విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ లో 2 తరగతి నుండి 9 తరగతి విద్యార్థుల్లో 24 మంది బంగారు పతకాలును సాధించినట్లు వివరించారు. మ్యాథ్స్ ఒలంపియాడ్ లో 1వ తరగతి నుండి 9 తరగతి విద్యార్థుల్లో 31 మంది బంగారు పతకాలు సాధించారని అన్నారు. విజ్ఞాన, గణిత శాస్త్రం పాఠ్యాంశాలలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ.. భవిష్యత్తులో ఉన్నత విద్యకు ఉపయుక్తంగా ఉండడం కోసం జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి నెలలో తిరుపతిలో నిర్వహించే రెండవ స్థాయి పరీక్షలకి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, గణిత, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు...

# పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనే లక్ష్యం

### - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### - పాలమంగళం జడ్పీ హైస్కూల్ లో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనే తమ లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నారాయణవనం మండలం లోని పాలమంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని



నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్కారు బడులలో కూడా కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ సమగ్రాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అభిలషించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రిష్ణాపట్నం సరోజనమ్మ కుటుంబానికి మద్దాలి ట్రస్ట్ ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున నెల్లూరు జిల్లా కోట మండలం కోట అకుతోట వీధిలో మృతి చెందిన క్రిష్ణాపట్నం సరోజనమ్మ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ..2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల.సురేష్ బాబు, తూపిలి.రాధాక్రిష్ణారెడ్డి, బండారు క్రిష్ణయ్య, మ(గి.అనీల్, తిరుపతి సుహాసిని, తిరివీధుల.నాగార్జున తదితరులు పాల్గొన్నారు...

# మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యం

## - ఈనారీలు సిఆర్పిల పాత్ర కీలకం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు : మహిళా సంఘాల పురోగతి, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా ఈనారీలు, సిఆర్పిలు మరింత బాధ్యతతో, సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని డిపిఎం వెంకటేష్ స్పష్టం చేశారు. బుధవారం పిచ్చాటూరు మండల కేంద్రంలోని వేలుగు మండల సమాఖ్య కార్యాలయంలో ఎపిఎమ్ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈనారీ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఎం వెంకటేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతంలో ఈనారీలు, సిఆర్పిలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సంఘాల ఖాతాల నిర్వహణలో పారదర్శకత ఉండాలంటే ఆర్థిక లావాదేవీలపై స్పష్టమైన అవగాహన అవసరమని తెలిపారు. ప్రతి లావాదేవీ రికార్డుల రూపంలో నమోదు కావడం, సమావేశాల్లో సభ్యులకు వివరించడం ద్వారా నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలంటే ఆర్థిక క్రమశిక్షణే పునాది అని తెలిపారు. చిన్న పొరపాట్లు కూడా భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారే అవకాశం ఉందని, అందుకే ఈనారీలు, సిఆర్పిలు ఎప్పటికప్పుడు శిక్షణలు పొందుతూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో సంఘాల ఖాతాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, రుణాల వినియోగం, తిరిగి చెల్లింపులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని డిపిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి లు రజని, సుబ్రహ్మణ్యం, శశికళతో పాటు ఈనారీలు, సిఆర్పిలు పాల్గొనారు.

# కె.ఎస్.ఆర్.టి.సి ఢీకొని వ్యక్తి మృతి



ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని పూతలపట్టు 71వ జాతీయ రహదారి పై బుధవారం కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో స్కూటరిస్ట్ ప్రమాద స్థలంలోని ప్రాణాలు విడిచారు. వివరాల మేరకు నాయుడుపేట పట్టణంలోని అగ్రహార పేటకు చెందిన షాహుద్దీన్, నాయుడుపేట నుండి కాళహస్తికి స్కూటర్ లో ప్రయాణిస్తున్నాడు బెంగళూరు నుండి నెల్లూరు వైపు ప్రయాణిస్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు స్కూటరిస్ట్ ను ఢీకొట్టడంతో తలకు బలమైన రక్త గాయమై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటన పై పెళ్ళకూరు ఎస్ఐ ఆదిలక్ష్మి ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు...

# పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం




ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు

స్వచ్ఛ భారత్ కు దూరంగా అపరిశుభ్రానికి నిదర్శనంగా పెళ్ళకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణం పడకేసిన పారిశుధ్యంలో మారింది. ప్రజా ఆరోగ్యానికి బాసటగా నిలుస్తూ.. స్వచ్ఛతకు అన్ని దర్శనంగా ఉండాల్సిన పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ్ ఆంధ్ర ఆనవాళ్లు కనిపించడం లేదు. 71వ జాతీయ ప్రక్కనే ఉన్న పల్లెటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో చెత్త చెదారం, ఆకులు అలములతో ప్రాంగణమంతా మారింది. ప్రజల రోగాలకు వైద్యం చేయడమే కాకుండా.. ఆహ్లాదకరమైన శుభ్రతతో కూడిన పరిస్థితులకు భిన్నంగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఉన్నారా..! సూపర్వైజర్లు ఏమయ్యారు శానిటేషన్ సిబ్బంది ఉండి కూడా లేనట్లే ఉన్నారు. రోజు వారి క్లీన్ అండ్ గ్రీన్ గా..ఉండాల్సిన ప్రాంగణంలో పిహెచ్సి ముంగిటే ఆకులు అలములతో నిండి ఉంది. శానిటేషన్ వర్కర్ తో పాటు, కంటిన్యూజెన్సీ స్వీపర్ సిబ్బంది ఉన్నారా..? ఉండి, వారు నిర్వహించాల్సిన విదలను విస్మరిస్తూ చలామణి చేస్తున్నారా..? అనే విమర్శలు కూడా ఉన్నాయి మండల ప్రజలు అనుకుంటున్నారు...

# దావోస్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో ఎమ్మెల్యే బొజ్జల



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

వరల్డ్ ఎకనామిక్ ఫోరం దావోస్ 2026 సదస్సులో భాగంగా మన దార్శనిక శిఖరం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న కీలక చర్చలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఇండియా లాంజ్ ప్రారంభోత్సవంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల స్వర్గధామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న ఈ గ్లోబల్ ప్రస్థానంలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందని భావిస్తున్నానన్న బొజ్జల. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి పలువురు ప్రపంచ స్థాయి పారిశ్రామిక వేత్తలను మరియు గ్లోబల్ లీడర్లను కలిశారు. అమెరికాకు చెందిన ప్రముఖ బిజినెస్ టైకూన్ రాజ్ మంతెన, జీఎంర్ రాజు, గ్రీన్ కో - ప్రతినిధి అనిల్ చలమలశెట్టి, అమరరాజా, రిచ్‌మండ్ సిల్క్స్ సుధీర్ వంటి దిగ్గజాలతో సమావేశమై మన రాష్ట్ర పారిశ్రామిక అవకాశాల గురించి చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా ఐటీ విద్యా శాఖ



మంత్రి నారా. లోకేష్ , కేంద్ర మంత్రి రావ్ మోహన్ నాయుడు, ఎంపీ సీఎం రమేష్ తో కలిసి బొజ్జల.సుధీర్ రెడ్డి పలు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో భేటీ అయ్యారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, మరియు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ తో జరిగిన ఈ చర్చలు అత్యంత విజయవంతంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అవతరించబోతోందని ఈ అంతర్జాతీయ వేదిక ద్వారా లభించే పెట్టుబడులతో మన శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి తెలిపారు...

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తహసిల్దార్ జయ జయ రావు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్లు శరీరంలో ఏ అవయవం కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవని కంటి చూపు ఉంటే ఏ పనైనా సక్రమంగా చేసుకునేందుకు శరీరం సహకరిస్తుందని కోట మండల తహసిల్దార్ జయ జయ రావు అన్నారు. బుధవారం కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో చెందోడు గ్రామానికి చెందిన ముప్పవరపు. వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, పేరిట ఏర్పాటైన ఎం.వి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా గిరిజన కాలనీ వాసులకు నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయగా.. శిబిరాన్ని కోట తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జయ జయ రావు ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజలవన చేశారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేయించుకుని స్వయంగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ..గత కొన్ని నెలలుగా ఈ సేవా కార్యక్రమాలకు తనను ఆహ్వానిస్తున్నారని తాను వివిధ పనుల వల్ల ఈ కార్యక్రమాలకు రాలేకపోయానని నేడు కచ్చితంగా వీరి సేవా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వచ్చి ఈ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తాను కోటలో బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి నిత్యం ఫౌండేషన్ నిర్వాహకుల వద్ద నుంచి సమాచారం అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు గత 18 సంవత్సరాలుగా 10,753 కార్యక్రమాలు నిర్వహించడం అది కూడా స్వయం కృషితో సంపాదించిన దాని ద్వారా ఈ సేవలు అందించడం నిర్వాహకులను అభినందించాలని ఆయన కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు నెలవుగా ఎం.వి రావు ఫౌండేషన్ నిలుస్తుందని ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. తదుపరి స్వయంగా కంటి వైద్య పరీక్షలు చేయించుకుని కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ కోట పంచాయతీ పరిధిలోని 200 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 50 మందికి పైగా కంటి అద్దాలు కావాలని గుర్తించగా..రమేష్ నేత్ర వైద్య నిపుణులు. స్థానిక నివాసి కొక్కుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకయ్య ముఖ్యంగా అవసరమైన వారికి పేదవారికి తన సహకారంతో కంటి అద్దాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నిరుపేదలకు కంటి అద్దాలు గుర్తించి ఫౌండేషన్ నిర్వాహకులు ద్వారా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పలువురికి కంటి చుక్కల మందులు, ప్రధాన ఉపాధ్యాయులు వెంకయ్య చేతుల మీదుగా కంటి వైద్య శిబిర నిర్వాహకులు ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన వారికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని శస్త్ర చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ పోలమ్మ, అంగన్వాడీ కార్యకర్త స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు...


# శ్రీసిటీలో 'ఆధ్యాత్మికతతో కర్తవ్య నిర్వహణ' అంశం పై స్ఫూర్తిదాయక ప్రసంగం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీసిటీ వరదయ్యపాలెం



శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి, హైదరాబాద్‌కు చెందిన విజ్డమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ఆధ్యాత్మికతతో కర్తవ్య నిర్వహణ' అనే అంశం పై బుధవారం ఉదయం శ్రీసిటీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తత్త్వవేత్త వినయ్ జీ స్ఫూర్తిదాయక ప్రసంగం చేయగా.. పలువురు పరిశ్రమల ఉద్యోగులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఆధునిక జీవనంలో ఆధ్యాత్మికత ఆవశ్యకత పై తగు అవగాహన పొందారు. స్థానిక బీరోలెక్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి అతిథిని పరిచయం చేసి వినయ్ జీ బోధనల పై




తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వినయ్ జీ తన ప్రసంగంలో భగవద్గీత ఆధారంగా ఆధునిక ఉద్యోగ జీవనంలో ఆధ్యాత్మికత ప్రాముఖ్యతను వివరించారు. ఫలితాలను ఆశించకుండా కర్తవ్య నిర్వహణ చేయడం, జయాపజయాల పట్ల నిశ్చల భావన కలిగి ఉండటం ద్వారా పని మరింత అర్థవంతంగా మారుతుందని తెలిపారు. కర్మయోగం ద్వారా నైతిక నాయకత్వం, ఆత్మ నియంత్రణ, మానసిక స్థైర్యం సాధ్యమవుతాయని వివరించారు. రాజస, తమస, సాత్విక గుణాల పై విశ్లేషణ, సోదాహరణ ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆత్మ నియంత్రణ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ..నిరర్థక విషయాలపై దృష్టి పెట్టకుండా.. జాగరూకతతో ఉద్దేశ్యపూర్వకమైన కార్యాచరణను ఆచరించమని సభికులను ప్రేరేపించారు. చివరగా కర్తవ్య నిర్వహణలో ఆధ్యాత్మికత అనేది పూర్తిగా జ్ఞాన ఆధారిత చర్య అని ఆయన నిర్ధారించారు. తమ ఆహ్వానం మేరకు శ్రీసిటీ విచ్చేసి విలువైన ప్రసంగం చేసిన వినయ్ జీకి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం పరిశ్రమల వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఉత్సాహంగా పాల్గొని వ్యాపార నిర్వహణ, వ్యక్తిగత అభివృద్ధిలో ఆధ్యాత్మికతను ఎలా అమలు చేయాలన్న అంశాల పై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సు, సంస్థల పనితీరు మెరుగుదలకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. విజ్డమ్ ఫౌండేషన్ 2017లో వినయ్ జీ స్థాపించిన ఒక ధార్మిక సంస్థ. ఇది సనాతన ధర్మంలోని మూల సూత్రాలను ప్రజలకు పరిచయం చేసి వాటిని ఆచరణలోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ఉపన్యాసాలు, అధ్యయన తరగతులు, వర్క్?షాప్?లు, కార్పొరేట్ సెమినార్ల ద్వారా ఒత్తిడి నిర్వహణ, స్వీయ అభివృద్ధి మరియు అర్థవంతమైన జీవన విధానానికి దోహదపడే ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తాయి...

# పేదమహిళల స్వయం అభివృద్ధికి ఈనారీ సిఆర్పిలు కృషి చేయాలి - ఏపిఎం.టి. ధనంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



పేద మహిళల స్వయం అభివృద్ధికి ఈనారీ, సిఆర్పిలు కృషి చేయాలని సెర్ప్ సహాయ ప్రాజెక్ట్ అధికారి టి. ధనంజయ రెడ్డి పేర్కొన్నారు.బుదవారం నారాయణవనం మండల సమాఖ్య కార్యాలయంలో ఇబి నారీలు సిఆర్ పిలకు మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఐబిడిపి ఎండి.వెంకటేష్ మాట్లాడుతూ ఇబి నారీ లు ప్రతి 10 సంఘాలకు ఒక్కరిని నియమించడం జరిగిందన్నారు. 25 సంఘాలు దాటినా విఓ నందు ఒక సిఆర్ పి వ్యవసాయ జీవనోపాదులు, మరొక సిఆర్ పి వ్యవసాయేతర జీవనోపాధులుపై పని చేయవలసి ఉంటుందన్నారు.శిక్షణ పొందిన వారు సంఘాల అభివృద్ధి కి సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలతో పాటు"మన డబ్బులు మన లెక్కలు " మొబైల్ యాప్ పై తెలియజేయాలని చెప్పారు.ప్రతి ఒక్కమహిళా సంఘ సభ్యురాలికి అవసరమైన ఉపాదికి ఎంసీపీ( సూక్ష్మ ఆర్థిక రుణ ప్రణాళిక ) తయారుచేసి రుణాలు పొందే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ సహాయప్రాజెక్ట్ అధికారి టి. ధనంజయ రెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలలోపు ఎస్ సి మహిళలకు జీవనోపాదుల ద్వార స్వయం ఉపాధి పొందుటకు పి ఎం అజయ్ పథకం సద్వినియోగం చేసుకునేందుకు అవగాహణ కల్పించవలెనని తెలిపారు.వివిద శాఖల సమన్వయము తోవిద్య,వైద్యం,ఆరోగ్యం,పారిశుధ్యశీ,పరిశుభ్రత, జీవనోపాదుల పెంపు పై నిరంతరం కృషి చేయాలని కోరారు. లింగ వివక్షతకు గురి కాకుండా మహిళల పురుసులతో సమానంగా సమానత్వం పొందేదుకు వారి హక్కులను తెలియజేయాలని సూచించారు.రుణాలు పొందినవారు వారి జీవన విధానం మెరుగు పరుచుకొనుటకు వివిధ వ్యాపారాలు, సొంతం గా ఆస్తులు సమకూర్చుకొని గౌరవాన్ని పొందాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని స్వయం సశీవృద్ధి పథకాలను ఉపయోగించుకుని ఘనసీయమైన అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమశీలో డిపి ఎం డి వెంకటేష్, ఎపిఎం టి. ధనశీజయ రెడ్డి, సి సి లు అరుణ్ కుమార్, నిమ్మి, నాగేంద్ర రావు, రాజేశ్వరి, ఎం ఎస్ కార్యదర్శి శాంతి,అకౌంటెంట్ మల్లిక, ఇబినారీలు, సిఆర్ పిలు పాల్గొన్నారు.

**జండర్ రిషోర్స్ సెంటర్ ద్వారా అవగాహణా ర్యాలీ** : నిరాశ్రాయులైన మహిళ ల కోసం జండర్ రిషోర్స్ సెంటర్ కృషి చేస్తుందని ఏపిఏ తెలిపారు.ఈ నారి,సి ఆర్ పిలకు జిఆర్ సి గురించి వివరించి, వారితో జండర్ ప్రతిజ్ఞ, మారక ద్రవ్యాల నిర్మూలణ ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. గ్రామస్తాయి లో ప్రతి సంఘానికి జండర్ పాయింట్ పర్సన్, హెల్త్ పాయింట్ పర్సన్ గుర్తించాలని తెలిపారు.మహిళలు ఎవరైనా ఎటువంటి ఇబ్బందులుకు గురైన పాయింట్ పర్సన్ సహాయం తో టోల్ ఫ్రీ నెంబర్లు, ఉమన్ హెల్ప్ లైన్ నెంబర్ కు తెలిపి రక్షణ పొందవచ్చుని సూచించారు.గ్రామస్థాయి లో పరిస్కారం కాని మహిళా సమస్యలు జి ఆర్ సి కి తెలిపి పరిష్కరించు కోవచన్నారు.ఈ కార్యక్రమం లో సెర్ప్ ఉద్యోగులు,ఇబినారీలు, సి .ఆర్. పి లు పాల్గొన్నారు.

# 8.74 కోట్లతో శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి

## 100 ఎకరాలలో నెల్లూరు నగర కార్పొరేషన్ సహకారంతో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు -మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్



నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం.రామానారాయణ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం రూ.8.74 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నరసింహకొండలోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..మొదటి ప్రాధాన్యత క్రమంలో ఈ రూ.8.74 కోట్ల పనులు చేపట్టి ఏడాదిన్నర లో పనులు పూర్తి చేస్తాం అని అన్నారు. శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి సంబంధించి 1,176 ఎకరాలు దేవాలయ భూములు ఉన్నాయి. 100 ఎకరాల్లో నెల్లూరు నగర కార్పొరేషన్ సహకారంతో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేస్తాం అని అన్నారు. దీనికి సంబంధించి అన్ని అనుమతులు జారీ చేస్తాం. సాధారణ భక్తులకే మా మొదటి ప్రాధాన్యత. ఎన్నో ఏళ్ల పురాతన ఆలయం అయినా శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు కావడం చాలా సంతోషకరం. ఎన్నో ఏళ్ల నుంచి శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రయత్నిస్తున్నాం, నేడు తగిన ఫలితం దక్కింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు అడిగిన వెంటనే మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద.విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి.సురేంద్ర రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల.ప్రదీప్, దేవరపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి.అశోక్ రెడ్డి, ఎంపీటీసీ గోళ్ళ ఉదయ్ భాస్కర్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, మండల కో - ఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ముత్యంశెట్టి శీనయ్య, చెరుకూరు.సింహాద్రి, మురళి, దుబ్బుగుంట కిష్టయ్య, తోడేటి.మురళి, టిడిపి నాయకులు వేమిరెడ్డి.నారాయణ రెడ్డి, తాటిపర్తి బాబు, సుధాకర్ రెడ్డి, టి.వెంకటేష్, గుంజి.అంకుల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పంట కాలవను అధికారులు పట్టించుకోరా..?

**● కాలవను సైతం..మింగేయగల కాలకేయులు ఎందరో పేటలో.. ● విన్నమాల పంట కాలవ కనుమరుగు అవ్వనుందా..?**

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేటలో వింత వైఖరి మొదలైంది..పంట కాలువను కబ్జా చేసి రహదారి వేయడం విడ్డూరంగా ఉంది అంటున్నా పట్టణ ప్రజలు. నాయుడుపేట స్వర్ణముఖి నది నుంచి విన్నమాల పంట పొలాలకు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కాలవను కొందరు ఆక్రమించి రహదారి ఏర్పాటు చేస్తున్నారు. నాయుడుపేట ఎల్.ఐ.సి ఆఫీస్ సమీపంలోని హోండా షోరూం పక్క నుంచి పంట కాలవ వినమాల చెరువులోకి వెళ్తోంది. హోండా షోరూం దగ్గర పంట కాలవను కబ్జా చేసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న కాలేజీకి రహదారి వేస్తున్నారంటూ విశ్వసనీయ వర్గాల సమాచారం. సంబంధిత ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారుల కళ్ళకి కాలువను కబ్జా చేసి రోడ్డు వేస్తున్న దృశ్యం కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నాయుడుపేట డ్రైనేజ్ వాటర్ ఇప్పుడు ప్రధానంగా ఆ కాలువ నుండే ప్రవహిస్తోంది. ఇలా ఎవరికి నచ్చినట్లు వాళ్లు కాలవను ఆక్రమించుకుంటూ పోతే రాబోయే రోజుల్లో డ్రైనేజ్ వాటర్ వెళ్లడానికి దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదురుకోక తప్పదు. వర్షాకాలంలో నాయుడుపేట మునిగిపోకుండా వర్షపు నీరు మొత్తం ఈ కాలం నుండే వెళ్తుంది. కాలవను కబ్జా చేసి రహదారి ఏర్పాటు చేస్తే నాయుడుపేట మునిగిపోక తప్పదు అంటున్నా పట్టణ ప్రజలు. గతంలో ఇదే కాలువ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక నిధులు కూడా కేటాయించింది. ఇప్పుడు కబ్జాదారుల చేతుల్లో కుచించుకుపోతుంది. సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువ కబ్జాను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. చూద్దాం మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు కాలువ కబ్జా మీద చర్యలు ఏమాత్రం చేపడతారో..?

# నేడు నాగలాపురం ఎంపీడీవో కార్యాలయంలో జాబ్ మేళా

**నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదేశాల మేరకు 22వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి నాగలాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాబ్ మేళా జరుగుతుందని తిరుపతి జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారి, ఆర్. లోకనాథం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం ఈఎంసి క్లస్టర్, శ్రీ సిటీ , తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలోని లేదా జిల్లా లోని పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా కు అర్హులు అన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు గురువారం ఉదయం 9 గంటల లోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉందన్నారు. ఇతర వివరములు కొరకు సంప్రదించండి 9440374535, 9988853335 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# మిట్టవడ్డిపల్లిలో స్మశాన స్థలం ఆక్రమణ

**గ్రామస్తుల్లో ఆగ్రహం పట్టించుకోని అధికారులు**

ప్రజాభూమి ప్రతినిధి దక్కిలి



దక్కిలి మండల కేంద్రంలో మిట్టవడ్డిపల్లి గ్రామంలో స్మశాన స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారంటూ గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లు స్మశానానికి సంబంధించిన భూమిని వ్యక్తిగత అవసరాలకోసం వినియోగించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం,గత కొన్ని దశాబ్దాలుగా గ్రామ ప్రజలు అంత్యక్రియల కోసం ఉపయోగిస్తున్న,స్మశాన స్థలంలో ఇటీవల కొంత భాగాన్ని ఆక్రమించి ముళ్ల తంతి,చేపట్టి ప్రయత్నం జరుగుతోందని వారు చెబుతున్నారు.ఈ చర్య వల్ల గ్రామ సంప్రదాయాలకు,మతపరమైన ఆచారాలకు,భంగం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మిట్టవడ్డిపల్లి స్మశాన స్థలం అనేది గ్రామానికి అత్యంత పవిత్రమైన మరియు ప్రజా అవసరాల కోసం కేటాయించబడిన భూమి అని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. అలాంటి స్థలాన్ని ఆక్రమించడం అనేది గ్రామ సమాజాన్ని అవమానించడమేనని వారు విమర్శిస్తున్నారు.ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ అంశంపై గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.స్మశాన భూమిని వెంటనే రక్షించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "ఇది వ్యక్తిగత సమస్య కాదు గ్రామం మొత్తానికి సంబంధించిన విషయం. రేపు అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేకపోతే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నిస్తున్నారు.స్మశాన భూమి హద్దులను సర్వే చేసి, అక్రమాలు జరిగి ఉంటే వెంటనేతొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యవహారంపై పసుపులేటి వెంకటేశ్వర్లును సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన స్పందన అందలేదని తెలిసింది. సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి,నిజానిజాలు వెలికి తీసి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ భూములు, ముఖ్యంగా స్మశాన స్థలాలు వంటి ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# మురికి నీటి నరకం- దళితవాడలో ప్రజారోగ్యం పై పెను ముప్పు..!

**● అందాలమల దళిత వాడ..'కంపు కోట'గా మారనుందా..? ● అనేకసార్లు దళిత వాడను డ్రైనేజీ పైపుల విషయంలో విజిట్ చేసిన పంచాయతీ సెక్రెటరీ ● చర్యలకు నోచుకోకపోవడానికి కారణాలు ఏమిటి?**

**● ప్రభుత్వం చేయాల్సిన పనిని దళితులు చేసుకున్నప్పటికీ పైప్ లైన్ కు పర్మిషన్ ఇవ్వని అధికార యంత్రాంగం**

**● ప్రభుత్వ నిర్లక్ష్యంతో విస్తరిస్తున్న వ్యాధుల భయం ● అధికారుల మౌనం పై అనుమానాలు..!**

**● దళితుల పట్ల అధికారులకు ఎందుకు ఇంత వివక్ష..? ● అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న దళిత వాడవాసులు..!**

**● "ఎంపీడీవో" ఈ సమస్య పైన చొరవ చూపాలి..! ● గ్రామాభివృద్ధి మాటలకే పరిమితమై, వాస్తవ పరిస్థితుల్లో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్న దృశ్యం**

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం అందాలమాల దళితవాడలో నెలకొన్న మురికి నీటి సమస్య ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఎక్కడ చూసినా నిలిచిపోయిన మురికి నీరు, దుర్వాసనతో కూడిన కాల్వలు, కాంక్రీట్ రోడ్లు. దళితులు వాళ్ళ కష్టార్జితం వెచ్చించిన డ్రైనేజ్ పైపులు కాని ఫలితం శూన్యం. కొండూరు గ్రామ పంచాయతీలి నుంచి సరైన స్పందన లేకపోవడంతో దళితవాడ వాసులు తమ సొంత ఖర్చులతో డ్రైనేజ్ పైపులు కొనుగోలు చేసినప్పటికీ అధికారులు. డ్రైనేజీ పైపులను భూమిలో పాతడానికి అనుమతి ఇవ్వడం లేదు. దీంతో దళిత వాసులు కష్టార్జితంతో కొనుగోలు చేసిన పైపులు వృథాగా మారాయి అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు దళిత వాడను డ్రైనేజ్ పైపుల విషయమై విజిట్ చేసిన పంచాయతీ సెక్రటరీ.ఈ సమస్య పై గ్రామస్థులు అనేక సార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినట్టు చెబుతున్నారు. పంచాయతీ సెక్రటరీ పలు మార్లు దళితవాడను సందర్శించి పరిస్థితిని పరిశీలించినప్పటికీ డ్రైనేజీ పైపులు వేయుటకు పరిష్కారం మాత్రం ఇప్పటి వరకు చూపలేదు. "వస్తాం.. చూస్తాం.. అన్న మాటలే తప్ప, పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని దళితులు చేసుకున్నప్పటికీ పైపు లైన్‌కు పర్మిషన్ ఇవ్వని అధికార యంత్రాంగం. ప్రభుత్వం చేయాల్సిన మౌలిక సదుపాయాల పనులను ప్రజలే చేపడితే వాటికి సహకరించాల్సిన అధికార యంత్రాంగం అడ్డంకులు సృష్టిస్తోందని గ్రామస్థులు మండిపడుతున్నారు. దళితుల సొంత నిధులతో డ్రైనేజ్ పైపులు వేసుకునుటకు అవసరమైన అనుమతులు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విసుగుతున్న దళిత వాడ అధికారుల మౌనం పై అనుమానాలు. కొంత కాలంగా సమస్య పరిష్కారం కాకపోవడంతో దళితవాడ వాసులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మురికి నీటి వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అయినా సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడం వెనుక కారణాలేమిటన్న అనుమానాలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. **అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న దళితవాడ వాసులు.** ఇది కేవలం ఒక వాడ సమస్య కాదు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యవసర అంశం. తక్షణమే అధికారులు డ్రైనేజ్ పైపు పైప్ లైన్ వేయుటకు మార్గం చూపెట్టి దళితవాడను మురికి నీటి నరకం నుంచి విముక్తి చేయాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు...

# ఆర్టీసీ డిపో నందు ఆదర్శ ఉద్యోగుల అభినందనసభ డిపో మేనేజర్ రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి ఆర్టీసీ డిపో నందు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ డిపో మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సభ నందు డిపోలో ఇంధన పొదుపు చేసిన ఉత్తమ డ్రైవర్లు అయిన బి.రాము, బి.మోహన్ ను, ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్ డి.నాగూర్ రెడ్డి, కె.నాగరాజ,పి.భాస్కర్ రావు , మరియు సంక్రాంతి ఆపరేషన్స్ లో అత్యధిక ఆదాయము సాధించిన , పి.వెంకటేశ్వర్లు, పి.శ్రీధర్ రెడ్డి కండక్టర్ లను డిపో ఉద్యోగుల సమక్షంలో అభినందించి వారికి పెన్స్ ను బహుకరించి నారు డిపో మేనేజర్ ఈ సందర్భముగా మాట్లాడుతూ డిపో నందు గల మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకొని డిపో కి ప్రభుత్వనికి మంచి పేరు తీసుకొని రావాలని తెలియచేసారు, సంక్రాంతి పండుగ సందర్భంగా స్పెషల్ ఆపరేషన్, ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీశక్తి పథకం విజయవంతముగా నిర్వహించి నందుకు గ్యారేజి,ట్రాఫిక్ సిబ్బందిని ఈ సందర్భముగా అభినందించినారు ఈ కార్యక్రమం నందు మెకానికల్ ఇంజనీర్ ఏ.ప్రభాకర్ డిపో సూపర్ వైజర్స్,ఆఫీసు సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## యర్రావారిపాలెం మండల సర్వ సభ్యసమావేశం

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.



యర్రావారిపాలెం మండల సర్వసభ్య సమావేశం మండలపరిషత్ అధ్యక్షులు రెడ్డమ్మ ఆధ్వర్యంలో బుధవారం వెలుగు సమావేశమందిరం లో జరిగింది. ఈ సమావేశానికి మండలంలో ఉన్నప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఎమ్ పి పి రెడ్డమ్మ మాట్లాడుతూ అభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా కట్టుబడి ఉన్నామన్నారు.ఎమ్ పి డి ఓ దివాకర్ మాట్లాడుతూ మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగున్నాయని ఇంకా గ్రామాల్లో ఏదైనా సమస్య లు ఉంటే తమ ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తెస్తే ప్రణాళిక లు తయారు చేసి ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకుని అభివృద్ధి కార్యక్రమాల కు శ్రీకారం చూడతామని తెలిపారు. తహసీల్దార్ వాసుదేవ కుమార్ మాట్లాడుతూ మండలం లో పలుగ్రామాల్లో రీసర్వే జరుగుతోందని ఈ రెసర్వే జరిగే చోట ప్రజల సహకారం కూడా చాలా అవసరం అని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఏ పి ఎమ్ తిరుమలరాజు మాట్లాడుతూ మునగ సాగుచేసి రైతులు ఆర్ధికంగా ఎదగాలని తెలిపారు. ఎ పి ఓ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నుంచి ఉపాధిహామీ జి రామ్ జి గా మారనున్నదని ఆ పధక ప్రణాళికల ప్రకారం ముందుకు సాగుతుందని తెలిపారు. తాగునీటి శాఖ అధికారులు మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక లు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఐ లోకేష్ మాట్లాడుతూ మండలం లో శాంతిభద్రలకు ఇబ్బంది లేకుండా తమ శాఖపనిచేస్తున్నదని తెలిపారు. మిగిలిన అధికారులు తమ తమ శాఖ కు సంబందించిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. జడ్ పి టి సి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నూతన ఎమ్ పి డి ఓ భవనం ఏర్పాటు చేయాలని తెలిపారు. రజక కార్పొరేషన్ డైరక్టర్ అన్నసముద్రం మధు మాట్లాడుతూ మండలం లో కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాల కు అధికారులు ప్రణాళిక లు సిద్ధం చేస్తే అవి ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో తలకోన ఈ ఓ రవీంద్ర రాజు,తలకోన చైర్మన్ సోమునాధ రెడ్డి,వ్యవసాయసహకారసంఘం చైర్మన్ సిరివెలు రఘు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎస్సీ కమిషన్ కార్యాలయంలో డాక్టర్ శ్రీపతి బాబుకు ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్న డాక్టర్ శ్రీపతి బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ జై రామ్ పాల్గొని డాక్టర్ శ్రీపతి బాబును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఎస్సీ వర్గాల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ శ్రీపతి బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమ పథకాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతా యుతంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబు కు ఘనసన్మానం

**టీ డి పి మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నరావు**

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీపతి బాబును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమితులైన శ్రీపతి బాబు విజయవాడ లోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయనకు మాజీ మంత్రి పరసరత్నంతో కలసి ,చిట్టమూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,కోడివాక మోహన్ పలువురు నాయకులు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన శ్రీపతి బాబు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి నిత్యాన్నదాన విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదు శేర్లింగంపల్లి వాస్తవ్యులు వాసు బాబు 1,01,116 రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డికు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతకు అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటో కాల్ ఏఈఓ మోహన్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ముక్కంటి సేవలో సత్తెనపల్లి ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి సత్తెనపల్లి ఎమ్మెల్యే శ్రీ కన్నా.లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే కు సాదర స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే కుటుంబానికి రాహు కేతు పూజలు నిర్వహించి, అనంతరం అంతరాలయ దర్శనం కల్పించారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కె. నాగరాజు, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర రవి, భాజాపా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోలా.ఆనంద్ తో పాటు పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**- ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందాల్సిందే**
**- క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రజలు సమస్యను తనకు నేరుగా తెలియజేయొచ్చు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్టమైన ప్రణాళికతో అనేక సంక్షేమ పథకాలు, ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుతో ప్రతి పౌరుడికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.బుధవారం నగరంలోని గిరిపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, విధులకు సకాలంలో హాజరవ్వాలని ఆదేశించారు. అనంతరం ఓపీ సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య పరీక్షలు, కన్సల్టేషన్ రూమ్‌ల పనితీరు, టెలీ క్లినిక్ సేవల అమలు తీరును సమీక్షించారు. లేబొరేటరీ విభాగంలో జరుగుతున్న పరీక్షలు, నివేదికల జారీ విధానం, అవసరమైన పరికరాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి, మందుల నిల్వలు, ఉచితంగా అందిస్తున్న ఔషధాల పంపిణీ, రోగులకు సరైన సమాచారం అందిస్తున్నారా అనే అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, చిన్నారులు, గర్భిణులు తప్పనిసరిగా టీకాలు పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచార పట్టికలు, అవగాహన పోస్టర్లను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్‌ఏ) ప్రయోజనాల సమాచారాన్ని సక్రమంగా ప్రదర్శించాలన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం పెంచుకునేలా సేవలు అందించాలని, శుభ్రత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవలే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమస్య ఉంటే కలెక్టర్‌కు నేరుగా తెలియజేయండి:ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై అభిప్రాయాలు, లేదా సమస్య ఉంటే ఆయా ఆసుపత్రుల్లో ప్రదర్శించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి (8885592974) ప్రజలు నేరుగా తెలియజేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆసుపత్రుల్లో అందించే సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సమర్థవంతమైన మానవ వనరులు, నిధులు వెచ్చిస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



## మలేరియా, డెంగ్యూ నియంత్రణ కు చర్యలు

- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని తాళ్లపల్లి గ్రామం, వేముల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య బుధవారం ల్యాబ్ రేటరీలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్, జబీవుల్లా లు ను మలేరియా, డెంగ్యూ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ప్రతి బుధవారం, ప్రతి శనివారం ల్యాబ్ కు అందజేయాలని తెలిపారు. ఎవరికైన మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుందని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు.

## నిరాహార దీక్షలకు విరామం

-ప్రజల సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం

కాంగ్రెస్, ముస్లిం లీగ్, ప్రజా సంఘాల నేతలు




ప్రజాభూమి,రాయచోటి

ప్రజల ఆవేదన పేరుతో రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ముస్లిం లీగ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో ఈనెల 7న ప్రారంభమైన సామూహిక నిరాహార దీక్షలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే అని కాంగ్రెస్ పార్టీ చీఫ్ సెక్రటరీ అన్నారు.తాము చేపట్టిన నిరాహార దీక్షలు ప్రస్తుతం కొన్ని రోజులు విరామం కల్పిస్తూ, నియోజవర్గం క్షేత్రస్థాయిలో వెల్లి పదివేల మంది ప్రజల సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని వారు అన్నారు.సంతకాల సేకరణ ఉద్యమాన్ని జనవరి 24 నుంచి ఫిబ్రవరి 6 తేదీ వరకు14 మండల కేంద్రాలలో 14 రోజుల పాటు గడప గడపకు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని రాయచోటి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 14 మండలాలలో ప్రజల సంతకాల సేకరణ చేపడుతామన్నారు. సంతకాల సేకరణ అనంతరం మళ్లీ సామూహిక నిరాహార దీక్షలు పునఃప్రారంభిస్తామన్నారు. జిల్లా సాధించేవరకు మా ఉద్యమం, న్యాయ పోరాటం ఆగదు అన్నారు. ఇంతవరకు మేము చేపట్టిన దీక్షలకు సహకరించిన , ప్రజలకు, ప్రజా సంఘాలకు, విలేకరులకు, పోలీసులు వారికి, రాయచోటి జిల్లా అభిమానులకు మా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారుమీ ఆధరాభిమానాలు మాపై మా పార్టీ పై ఇలాగే ఉండాలనికోరుకుంటున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఐయుఎంఎల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎస్ బాషా, ప్రజాసంఘాల నాయకులు అజీజుర్ రెహమాన్, అస్లాం, జిలాన్, ఆఫ్టబ్, ఖాదర్, యాహియా, సురేష్ రెడ్డి, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు:జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి

అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా రవా ణా శాఖ ఆధ్వర్యంలో 9-1-2026 నుంచి 18-1-2026 వరకు ప్రైవేటు బస్సులలో అధిక చార్జీల వసూలుపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ ప్రత్యేక డ్రైవ్‌ను అధికారులు సమర్థవంతంగా చేపట్టి, అధిక టికెట్ చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసి రూ. 4,10,000 జరిమానా విధించినట్లుగా పేర్కొన్నారు. అనుమతి లేకుండా నడపడం, పన్నులు చెల్లిం చ క పోవడం, డాజ్లింగ్ లైట్లు వాడటం తదితర ఉల్లంఘనలపై మరో 15 కేసులు నమోదు చేసి రూ. 32, 350 జరిమానా విధించారని, ప్రయాణికుల నుంచి అందిన అధిక చార్జీల ఫిర్యాదులను సీరియ స్‌గా తీసుకొని, బస్సు యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని, అసాధారణంగా టికెట్ చార్జీలు వసూలు చేసిన ట్రావెల్స్‌పై తనిఖీల సమయంలో చలాన్లు జారీ చేసినట్లుగా పేర్కొ న్నారు. ఈ చర్యల ద్వారా బస్సుల్లో టికెట్ చార్జీలు ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకో వడంతో పాటు, ప్రయాణికుల భద్రతను కూడా రవాణా శాఖ అధికారులు బస్సుల యాజ మా న్యం వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇకపై ఎవరైనా చట్ట విరుద్ధంగా అధిక టికెట్ చార్జీలు వసూలు చేస్తే, చట్ట ప్రకారం కేసులునమోదు చేస్తామని రవాణా శాఖ అధికారి పేర్కొన్నారు.

## అత్యవసర వేళ యువకుడి రక్తదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనీమియాతో బాధపడుతున్న హిందూపురానికి చెందిన శ్రావణికి గా 0+ రక్తం అత్యవసరం అని వైద్యులు ప్రకటించగానే అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు యువకుడు. ఆపద సమయంలో ఎన్నోసార్లు ముందుకు వచ్చిన పవన్ రక్తదానం చేయగా ఈసారి కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి తన అమూల్యమైన 0+ రక్తాన్ని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. మానవత్వమే మతంగా భావిస్తూ, నిస్వార్థ సేవలో ముందుండే పవన్ కు ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఏ పరిస్థితుల్లోనైనా స్పందిస్తూ రక్తదాన ఉద్యమంలో పాల్గొంటున్న ప్రతి రక్తదాత ఉద్యమ సైనికుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులు టాక్స్ బేస్ ను పెంచాల్సిన అవసరం ఉంది

**ఆటో అప్రూవల్ (14ఏ) దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి**
**90 శాతం రిటర్న్ ఫైలింగ్ ను 100 శాతానికి చేర్చాలి**
**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: వ్యాపారస్తులపట్ల స్నేహ భావంతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర పురోభివృద్ధికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాడేపల్లిలోని వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం రేంజ్ ఆఫీసర్లు (ఆర్వోలు), జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో మంత్రి పయ్యావుల కేశవ్ రెవెన్యూ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంస్కరణలు రాజకీయంగా సరైనవే కాక ప్రజలకు, వ్యాపారులకు అనుకూలమైనవని తెలిపారు. డిసెంబర్ నాటికి నిర్దేశించుకున్న వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని గుర్తుచేశారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పన్ను వసూళ్ల వృద్ధి రేటు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని గణాంకాలతో సహా వివరించారు.రాష్ట్ర పాలన సజావుగా సాగేందుకు రాబోయే మూడు నెలల్లో అవసరమైన నిధుల సమీకరణలో వాణిజ్య పన్నుల శాఖ పాత్ర కీలకమని మంత్రి స్పష్టం చేశారు. సంస్కరణల పేరుతో అధికారులు బాధ్యతల నుంచి రిలాక్స్ కావద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని గమనిస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ పనితీరును స్ఫూర్తిగా తీసుకుని, వాణిజ్య పన్నుల శాఖ కూడా పన్ను పరిధి (Tax Base) పెంచి లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్యాక్స్ బేస్ పరంగా చూస్తే వృద్ధి చాలా స్వల్పంగా ఉందని, పన్ను సంస్కరణలకన్నా అధికారుల పనితీరు, సామర్థ్యమే ట్యాక్స్ బేస్ పెరుగుదలకు కీలకమని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో వాణిజ్య పన్నుల శాఖ పనితీరును పోల్చి విశ్లేషించాలని సూచించారు. ఆటో అప్రూవల్ (14A) సౌకర్యాన్ని తప్పుడు మార్గాల్లో ఎవరైనా ఉపయోగిస్తున్నారా అనే విషయాన్ని నిశితంగా అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుతం 90 శాతం రిటర్న్ ఫైలింగ్ జరుగుతోందని, అధికారుల కృషితో దీన్ని 100 శాతానికి తీసుకెళ్లేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్దేశిత గడువు లోగా ఆడిట్ కేసులకు పరిష్కారం చూపాలని, క్షేత్రస్థాయి అధికారులు అంకితభావంతో పనిచేసి పన్ను ఎగవేతను అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నివేదికల ఆధారంగా పనిచేస్తూనే, డీలర్ల పట్ల సానుకూల దృక్పథంతో, మానవీయ కోణంలో (Human Touch) వ్యవహరించాలని మంత్రి సూచించారు. పనితీరును మెరుగుపరుచుకునేందుకు ప్రతి అధికారి డైలీ లేదా వీక్లీ డైరీ నిర్వహించాలని సూచించారు. శాఖలో కొత్త పోస్టుల సృష్టి ద్వారా పదోన్నతులు లభిస్తాయని, ఇది శాఖ చరిత్రలోనే ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. పని ఒత్తిడి పేరుతో బాధ్యతల నుంచి తప్పుకోవడం సరికాదని, తమ పనిని ఆస్వాదించని వారే ఒత్తిడిని సాకుగా చూపుతారని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ ఇమేజ్ పెంచుతున్న సమయంలో, వాణిజ్య పన్నుల శాఖ కూడా ఆయనకు అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో, ముఖ్యంగా ఈ త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాత రికార్డులను తిరగరాయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు అవార్డులు, మెడల్స్ అందుకుంటే తాను ఎంతో సంతోషిస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు.ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సు ద్వారా గూగుల్ సంస్థ వంటి పెద్ద సంస్థల నుంచి పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంలో భాగంగా రాబోయే ఐదేళ్లలో రూ. 40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆశిస్తున్నామని, పరిశ్రమల రంగంలో ఇప్పటికే రూ. 16 లక్షల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 29 శాతానికి పైగా రెవెన్యూ వృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. జీఎస్టీ-2.0 (GST 2.0) ద్వారా సాంకేతికతను వినియోగించి రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), ఐటి (IT) ద్వారా పన్ను వసూళ్లు, డేటా విశ్లేషణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. వ్యాపారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ స్మార్ట్ గా పని చేయాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు. ఎ మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా పన్ను చెల్లింపుదారుల సందేహాలను నివృత్తి చేయడంలో రాష్ట్రం ముందుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్ జనరేషన్ పోర్టల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో పన్ను ఎగవేతలను అరికడుతున్నామని, పారదర్శకత పెరిగి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ-వే బిల్లుల సంఖ్యలో గతేడాదితో పోలిస్తే 9.5 లక్షల పెరుగుదల ఉండటం రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకుంటున్నాయనేందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మార్చి నాటికి ఆదాయ వృద్ధిని 10 శాతానికి తీసుకెళ్లాలని అధికారులకు ప్రధాన కమిషనర్ బాబు. ఎ సూచించారు.వర్క్ షాపులో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ (లీగల్) డి. రమేష్, సెక్రటరీ టూ సిసిఎస్టి రవిశంకర్, స్పెషల్ కమిషనర్ అఫ్ స్టేట్ టాక్సెస్ ఎన్. సౌమ్య పాల్గొన్నారు.

## వన్ టౌన్ ఎస్ఐగా ఇషాక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇషాక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అమరాపురం ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఆయన్ను బదిలీల్లో భాగం గా హిందూపురం వన్ టౌన్ స్టేషన్‌కు నియమిం చా రు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటానని ఎస్ఐ ఇషాక్ తెలిపారు.



## రౌడీయిజం చేస్తే తాటతీస్తాం

– హిందూపురం డిఎస్పీ కె.వి. మహేష్ హెచ్చరిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రౌడీయిజంకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ కెవి మహేష్ హెచ్చరించారు. ఇటీవల పులమతి పంచాయతీ పరిధిలోని సడ్లపల్లిలో ఈ నెల 19న ప్రవీణ్ కుమార్‌పై కొడవలితో దాడి చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్పీ చెప్పారు. ఈ మేరకు కు బుధవారం హిందూపురం డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐలు జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, ఎస్ఐ నరేంద్రలతో కలిసి వివరాలను తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ సీఐ కె. జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సంబంధిత కేసు దర్యాప్తు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11.30 గంటల సమయంలో లేపాక్షి మండలం పి. సడ్లపల్లి నుండి తిలక్‌నగర్‌కు వెళ్లే క్రాస్ రహదారి వద్ద నిందితుడైన సాయి కుమార్ ను అరెస్టు చేసి, నేరానికి ఉపయోగించిన కొడవలిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఈనెల 19వ తేదీ రాత్రి లేపాక్షి మండలం సడ్లపల్లిలో జరిగిన ఘర్షణలో నిందితుడు సాయి కుమార్, ప్రవీణ్ కుమార్‌పై కొడవలితో దాడి చేయగా, బాధితుడికి తీవ్ర రక్తగాయాలు అయ్యాయని, ఈ ఘటనపై బాధితుడి తండ్రి డి. నాగ భూషణ (50) ఇచ్చిన ఫిర్యాదు మేరకు లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్టు చేసినట్లు వివరించారు. కాగాగ్రామాల్లో రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.



## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొత్త హస్నాబాద్ అంగన్వాడి కేంద్రాలను స్థానిక హిందూపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల రికార్డులను, పిల్లలహాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్ర విద్యార్థులకు చక్కని ఆటపాటలతో కూడినఆంగ్ల విద్యను నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడి కార్యకర్తలు సునీత, మస్తాన్ బీ, అంగన్వాడి సహాయకురాళ్లు, బాలింతలు, గర్భవతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి బృందావన్ ట్రేడర్స్ నిర్వాహకులు సికే రవి రూ.2,01,116/- విరాళంగా అందజేశారు. తమ తండ్రి సిఏ కృష్ణయ్య జ్ఞాపకార్థం నూతనంగా నిర్మిస్తున్న ఆలయం కోసం ఈ వితరణ అందజేసినట్లు తెలిపారు. విరాళాన్ని శాశ్వత సభ్యత్వం కింద ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం వితరణ అందించడం పట్ల ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము తదితరులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# మోదీ దారిలో రాష్ట్రాన్ని అమ్మే కూటమి ప్రభుత్వం

- ఐక్య సంఘటిత ప్రజా ప్రతిఘటన అవసరం.
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆరోపణ

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణలు, భూ సమీకరణలు న్యాయ స్థానం ముందు చెల్లవని మాజీ మంత్రి వర్యులు, రైతు సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజల కిచ్చిన హామీలను అమలు చేయాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని, ఇష్టానుసారంగా చేపట్టే భూ సేకరణలు, భూపందేరాలు నిలుపుదల చేయాలని, ఉద్యమకారులపై పెట్టిన పిడి యాక్ట్ కేసు, రౌడీ షీట్స్ తొలగించాలని సిపిఐ ఎమ్ ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో జనవరి 20 వ తేదీ మంగళవారం జరిగిన ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై శోభనాద్రీశ్వరావు గారు ప్రసంగించారు. అయన మాట్లాడుతూ కార్పొరేట్లకి దేశాన్ని మోదీ దోచిపెడుతుంటే అమరావతి మోదీగా తయారైన చంద్రబాబు రాష్ట్రాన్ని పప్పు బెల్లంలా బడా బాబులకు పంచుతూ క్విడ్ ప్రోకో కి పాల్పడుతున్నారని అన్నారు. శ్రీకాకుళం నుండి కరేడు వరకు రైతులు ఐక్యంగా చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇదే నిరంకుశ పంథాలో ముందుకువెళ్తే ఒక ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కె పోలారి అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ పీవీ నర్సింహరావు సర్కార్ ప్రవేశపెట్టిన సరళీకరణ విధానాలను 1990 దశాబ్దంలోనే అమలు చేసి కార్పొరేట్ల చేత ఆదర్శంగా పేరొందిన చంద్రబాబు సర్కార్ తొలి వరసలో ఉందనీ, నాటి నుండి నేటి వరకు కార్పొరేట్ల సేవలో అగ్ర వరసలో ఉందన్నారు. ప్రజాధనంతో నిర్మాణమైన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి ల పేరుతో ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును, ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్లకు బలి చేయడమే అన్నారు. నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పై దాడి చేస్తున్నదని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడమే కాకుండా పథకాన్ని నీరు కార్చి వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బ తీస్తున్నదన్నారు. విద్యుత్ బిల్లు ద్వారా ప్రజలపై బారాల వేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్నదనీ అయినా చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి కొమ్ముగాస్తూ ప్రజలను వంచిస్తున్నదని అన్నారు. గత 20 నెలల్లో ఒక్క కొత్త పింఛను ఇవ్వకపోగా 6లక్షల పింఛన్లు తొలగించారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు నెలకు 1500 చొప్పున వేస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయకుండా మహిళా లోకాన్ని వంచించారని గుర్తు చేశారు. ఆటో, హమాలీ, భవన నిర్మాణ కార్మికులకు కూడా హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులపై దుర్మార్గ పూరితంగా తప్పుడు కేసులు బానాయిస్తున్నారని అన్నారు. అనకాపల్లిలో సిపిఎం నాయకుడు అప్పల రాజు పై పిడి యాక్ట్ పెట్టడం, తిరుపతి హక్కుల సంఘం నేత క్రాంతి చైతన్యపై రాజద్రోహం కేసు బనాయించడం ద్వారా మోడీ సర్కార్ అడుగు జాడల్లో నడుస్తున్నదని చంద్రబాబు సర్కార్ రుజువు చేసిందన్నారు. విజయవాడలో పట్టుకొని అడవులకు తీసుకెళ్లి హిడ్మా వంటి వారిని కాల్చి చంపడానికి అనుమతించడం మోడీ సర్కార్ నరమేధంలో బాబు సర్కార్ భాగస్వామ్య పాత్రను రుజువు చేసిందన్నారు. ఈ నయా వంచక ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఎదిరించి పోరాడాలన్నారు. బాధిత సమూహాలను కదలించి ప్రజా ఉద్యమం నిర్మించాలని పిలుపు నిచ్చారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర మరో అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా మందస కార్గో, వెన్నెవలస థర్మల్, విశాఖ అంబుజా, గూగుల్ డాటా సెంటర్, తూర్పు గోదావరి టైగర్ జోన్, జీలుగుమిల్లి నావల్ డిపో, నెల్లూరు జిల్లా కరేడ్, అనంతపురం ఇళ్ల స్థలాల వరకూ అన్ని భూ సమస్యలపై బాబు సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాల్ని వివరించారు. జాబ్ క్యాలెండరు, నిరుద్యోగ భృతి వంటి అంశాల పై యువతను మోసగించిందని అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్ లక్ష్మి మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను చంద్రబాబు సర్కార్ మోసగించే రకరకాల విధానాన్ని అనేక ఉదాహరణలతో వివరించారు. తొలుత న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాగర్ నాయకులను వేదిక పైకి ఆహ్వానించారు. వివిధ ప్రజా సంఘాల నేతలు పి. పద్మ, పి. శ్రీనివాస్, బి పద్మ, కేవీ రమణ, బద్ద వెంకట్రావు, నాగేశ్వరావు, మణి, దుర్గ, దాది శ్రీనివాస్, ముని శంకర్, బుద్ధా సోమయ్య, ఎస్ రామ్మోహన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




# కష్టాల్లో ఉన్నవారికి కొన్నంత భరోసా కల్పించడంలో కలిగే ఆత్మసంతృప్తి మాటల్లో చెప్పలేనిది

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

కష్టంలో ఉన్న వారికి కొండంత భరోసా కల్పించడంలో కలిగే ఆత్మసంతృప్తి మాటల్లో చెప్పలేనిదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. తమ దాతృత్వంతో అవసరార్థులకు సాయం అందించాలని తాను ఇచ్చిన పిలుపుమేరకు గత 18 నెలల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కోటి రూపాయల వరకు దాతలు సాయం అందించినట్లు తెలిపారు. ఏలూరు అగ్రహారం లోని నగరగంటి ప్రభ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాన్సర్ బాధితులకు, కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం, ఆర్థిక భరోసా అందించే కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 మంది క్యాన్సర్, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధుల బాధితులకు లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని వర్గాలకు మేలు చేసేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయంతో పాటు పక్కవారికి సహాయం చేయాలన్న ఉన్నత లక్ష్యం ఉన్న వారిని కూడా చైతన్యవంతులను చేసి వారి ద్వారా కూడా అవసరార్థులకు సాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ విధంగా దాతల సహకారంతో గత 18 నెలల కాలంలో కోటి రూపాయల వరకు కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక చేయూతనందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ తో బాధపడుతున్న వారికి దాతల సహకారంతో ఆపన్న హస్తం అందిస్తున్నట్లు చెప్పారు. ఒక దాతను చూసి మరో 10 మంది స్ఫూర్తి పొందితే ఎంతోమందికి సాయం అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. తన తల్లి నగరగంటి సర్వలక్ష్మి జ్ఞాపకార్థం ప్రతినెలా సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నగరగంటి ప్రభాకర్ ను ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఏలూరు నగరపార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు, డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ బోస్లే, నాయకులు దువ్వూరి కృష్ణమూర్తి,ఆర్నేపల్లి తిరుపతి,తవ్వా అరుణ కుమారి పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా తరగతులు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు జిల్లా వెంకటాపురం పరిధిలోని టి. జయరాజు 16 ఎకరాల ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలో ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేయగా,శిక్షణ నిపుణులుగా పాల్గొన్న నున్న గణేష్ విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు

## మాకొద్దు... ఈ పునరావాసం



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మా ఇష్టం లేకుండా, ఉపాధి లేని గంగవరం ప్రాంతానికి బలవంతంగా తరలించేందుకు అధికారులు పత్రికి చేస్తున్నారనీ, ఈ పునరావాసం మాకొద్దు అని మండలానికి చెందిన ధర్మతాళ్లగూడెం నిర్వాసిత గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన తమకు, అప్పట్లో అపూర్వ భరత్ ఉన్న సమయంలోనే యటపాక మండలంలోనే పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకే గ్రామసభలో ఆర్ తీర్మానం చేసి అధికారులకు సమర్పించామని గ్రామస్తులు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ హామీలన్నింటినీ పక్కనపెట్టి, తమను గంగవరం ప్రాంతానికి వెళ్లాలంటూ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు."అక్కడ మా జీవనాధారం లేదు, వ్యవసాయం లేదు, ఉపాధి అవకాశాలు లేవు మా పిల్లల చదువుకు కూడా సరైన సదుపాయాలు లేవు. ఇలాంటి చోటికి మమ్మల్ని పంపడం న్యాయమా?" అని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈమేరకు ధర్మతాళ్లగూడెం గ్రామస్తులు గ్రామంలో సమావేశమై పిసా కమిటీ ద్వారా తీర్మానం చేసి, అనంతరం చింతూరు ఐటిడిఎ పీఓ కు ఈ తీర్మాన పత్రాన్ని, వినతి పత్రాన్ని అందించేందుకు గ్రామస్తులు అంతా వెళ్లారు.

## పంచాయతీ కార్యదర్శుల బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

గ్రామాల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా పనిచేస్తామని ఆగిరిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.వరలక్ష్మి, వట్టిగుడిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.గణేష్ అన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు తెలిపారు. ఆగిరిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పి.వరలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరం పరిధిలోని పేకాడ గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన ఆమె, గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి పొంది ఆగిరిపల్లి గ్రామపంచాయతీకి బదిలీపై వచ్చారు. అలాగే ఆగిరిపల్లి మండల పరిధిలోని వట్టిగుడిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జె.గణేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జంగారెడ్డిగూడెం పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో పనిచేసిన ఆయన, గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి పొంది వట్టిగుడిపాడు గ్రామపంచాయతీకి బదిలీపై నియమితులయ్యారు.

## ఈ-నారీల ఏర్పాటు, శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మహిళలంతా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో వృత్తి నైపుణ్యత, స్థిరమైన జీవనోపాధి కల్పించుకోవటానికి అవసరమైన రుణ సదుపాయం కల్పించుట వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల సమాఖ్య కార్యాలయం లో చేపట్టారు. సి.ఆర్.పి. వి.ఓ.ఏ లకు శిక్షణ తో పాటు మహిళా సంఘాలకు వివరించటం జరిగిందని ఏ.పి.ఎం మంగాయమ్మ తెలిపారు. మన డబ్బులు..మన లెక్కలు అనే యాప్ ద్వారా మహిళలు తమ ఆర్థిక లావాదేవీలు పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంఘం లోని 10 వ తరగతి చదువుకున్న మహిళలకు ఈ-నారీ శిక్షణ ఇచ్చి మహిళా సంఘాల లావాదేవీలను చూసేందుకు 10 గ్రూపులకు ఓ ఈ-నారీ ని నియమించి వారికి నాలుగురోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు.

## మూడవ రోజుకి చేరిన సౌర యాగం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో వేంచేసివున్న శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయం వేదికగా, ఏటా మాఘ మాసం లో నిర్వహించే సౌర యాగం గత రెండు రోజులుగా జరుగుతుంది. అర్చక బ్రహ్మ కౌతావరపు విశ్వనాథ శర్మ అధ్వర్యం లో జరుగుతున్న ఈ యాగం లో నిత్యం సూర్య నమస్కారాలు, సూర్య భగవానునికి నిత్యం అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు.

## కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్కిని విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో విబిజిరామ్ జి అవగాహన సదస్సు

### జిల్లా కిసాన్ మోర్చా కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు లో లైన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో వి బి జి రామ్ జి అవగాహన సదస్సు మరియు జిల్లా కిసాన్ మోర్చా కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు విక్కిని విశ్వేశ్వరరావు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా విక్కిని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి మరిన్ని సంస్కరణలతో విబిరామ్ జి అంతకుము యొక్క ముఖ్య ఉద్దేశం ఉపయోగాలు గూర్చి వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభజరామ్ జి ఓ కన్వీనర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య జిల్లా కన్వీనర్ కొండల సాయి కుమార్ యాదవ్ రాష్ట్ర కిసాన్ మోర్చాఉపాధ్యక్షులు కాల ధనరాజు జిల్లా జనరల్ సెక్రెటరీ సాహితీ వరం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కంద వీరాస్వామి జిల్లా ఉపాధ్యక్షురాలు తేజ మూర్తుల ఉషారాణి ఇంకా జిల్లా కిషన్ మోర్చే సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఓం శాంతి బాబా సమావేశం నిర్వహించడానికి అనుమతిపై వివరణ ఇచ్చిన ఈవో త్రినాథ్

ప్రజా భూమి ప్రతినిధి–అన్నవరం

అన్నవరం శ్రీ సత్యదేవుని కొండపైన ఓం శాంతి బాబా సభలు నిర్వహించ తలపెట్టిన ఓం శాంతి వారికి అనుమతులు ఇచ్చినట్లు సోషల్ మీడియా వేదిక గా సూర్య ఆకుంది ఇన్స్టాగ్రామ్ లో చూసి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం లో. శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ఆలయ అధికారులను అడగ్గానికి హిందూ బంధువులు అందరం కలిసి మంగళవారం వెళ్లడం జరిగింది.అక్కడ ధర్మవీర్ హిందూ పరిరక్షణ సమితి వారు కూడా కలిసారు. అందరం కలిసి ఆలయ ఈవో అయిన త్రినాథ్ రావు ని కలిసి అడగడం జరిగింది అప్పటికే ఓం శాంతి వారికి అనుమతులు నిరాకరించి కేన్సిల్ చేయడం జరిగింది అని ఈవో త్రినాథరావు చెప్పారు విషయమై వివిధ హిందూ ధార్మిక సంస్థల వారు కూడా వచ్చి వ్యతిరేకించడం జరిగింది.మన హిందూ బంధువుల మనోభావాలు దెబ్బతిన కుండా ఈవో త్రినాథరావు చూపిన చొరవ ప్రశంసనీయం ఈవో స్పందన చాలా సంతృప్తికరంగా ఉంది. శ్రీ స్వామి వారి దర్శించుకుని రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో జగతా శ్రీనివాస్. సమరసత్తాకన్వీనర్ .చిక్కాల శ్రీనివాస్ వికాస తరంగిణి సభ్యులు పేరిచెర్ల రామరాజు ఆస్ట్రాలజీ వాస్తు సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

### 34 రోజులకు గాను 2,05,51,004 (రెండు కోట్ల ఐదు లక్షల యాభై ఒక్క వెయ్యి) ఆదాయం.

ప్రజా భూమిప్రతినిధి- కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి మొత్తం రూ.1,46,07,768 రూ లు ఆదాయంగా లభించింది, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.59,43,236 ల ఆదాయం లభించింది, మొత్తం 34 రోజులకు గాను రూ2,05, 51,004లు ఆదాయంగా లభించినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. నగదు తో పాటు 26 గ్రాముల బంగారం, 1kg 200 గ్రాముల వెండి కానుకలుగా లభించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 14 దేశాలకు చెందిన 87 విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు పెండ్యాల భవాని, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, సిద్ద సూర్య కుటుంబరావు, మసకపల్లి త్రిమూర్తులు హాజరయ్యారు. అలాగే అర్చకస్వాములు, వేద పండితులు, గ్రామస్తులు, శ్రీవారి సేవకులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. హుండీ ఆదాయం



లెక్కింపుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (లక్ష్మీ పోలవరం) మరియు కెనరా బ్యాంక్ (రావులపాలెం) అధికారుల సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) మరియు కార్యనిర్వహణాధికారి ఐ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ, భక్తుల విశ్వాసం మరియు సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేపడుతున్నామని తెలిపారు.

## జగన్నాధంకు "అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం"



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ మరియు శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రాచీన కవులైన శ్రీనాథుడు, ఏనుగు.లక్ష్మణ కవి, కంచర్ల గోపన్న వారసులైన డాక్టర్ కావూ రి.శ్రీనివాస్ శర్మ, డాక్టర్ ఏనుగు. శివరామప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు మరియు ఇతర ప్రముఖ చేతులు మీదుగా విజయవాడలోని విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం లో నిర్వహించిన సాహితీ సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో వరదయ్యపాలెంకి చెందిన ఉపాధ్యాయుడు, కవి, జానపద కళాకారుడు పొల్లూరు జగన్నాధంను అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధం తెలుగు అక్షర సేవలను, సాహిత్యమరియు సాంస్కృతిక తపనను, సృజనాత్మక ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తిమండ.ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి పార్థసారథి, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పారిశ్రామిక అవకాశాలు : డా. ఎన్.గ్రీఫ్



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఏవీఐసీ డైరెక్టర్ డా. ఎన్.గ్రీఫ్, కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ఎన్.గ్రీఫ్ మాట్లాడుతూ తయారీ రంగానికి రూ.50 లక్షలు, సేవా రంగానికి రూ.20 లక్షల వరకు రుణాలు, మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తామని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలను కార్యరూపం దాల్చేందుకు ఎంఎస్ఎంఈ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఎన్ఆర్ఐ చైర్మన్ ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఐసీ, బ్యాంకులు, కేవీఐసీ అధికారులు, నోడల్ ఆఫీసర్ డి సుబ్రహ్మణ్యం, ప్రాంగణ ఉపాధి అవకాశాల అధికారి సురేంద్రబాబు తదితరులు పాల్గొని విద్యార్థులు అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

## కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్ కలిదిండి చైతన్య రాజుకి శతకోటి అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురంలోని కోనసీమ కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ కలిదిండి సత్యనారాయణ రాజు చైతన్య రాజు పేషంట్ చింత యశ్వంత్ కు చేసిన సహాయం నిజంగా అభినందనీయం. సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రులలో బిల్లుల భారం ఎక్కువగా ఉంటుందనే ఆందోళన ఉంటుంది, కానీ ఇలాంటి సంఘటనలు మానవ త్వాన్ని చాటిచెబుతాయి. ఆయన చొరవను కొనియాడుతూ పేషెంట్ తండ్రి చింత కనకరాజు మానవత్వాన్ని చాటుకున్న కిమ్స్ చైర్మన్ కలిదిండి సత్యనారాయణ రాజు చైతన్య రాజు అమలాపురం ఆపదలో ఉన్న పేషెంట్లకు అండగా నిలుస్తూ అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్ కె. చైతన్య రాజు వేలాది మంది పేషెంట్లకు తన ఉదార తను జిల్లా నలుమూలల నుండి వచ్చిన పేషెంట్లకు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారు బోడసకుర్రు పల్లిపాలెం కు చెందిన చింతా నాగేశ్వర రావు కుమారుడు గత 45 రోజుల నుండి ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒక నిరుపేద పేషెంట్ ఆర్థిక ఇబ్బంది లను గమనించిన ఆయన, మానవతా దృక్పథంతో స్పందించి హాస్పిటల్ బిల్లును తగ్గించి మానవత్వాన్ని చాటుకున్న కలిదిండి సత్యనారాయణ రాజు చైతన్య రాజు

## హామీల అమలుపై వైకాపా నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – విశాఖపట్నం

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో విఫలమైం దని విశాఖ గురుద్వారా జంక్షన్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నేతలు నిరసన తెలిపారు. నగర మహిళా విభాగం అధ్యక్షురా లు పేడాడ రమణికుమారి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యనిర్వహణ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో కూటమి ప్రభుత్వ తీరు పై ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించకపోగా, చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' పథకాలను విస్మరించారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, మహిళలకు పెన్షన్ వంటి పథకాలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎదురుదాడులకు దిగుతోందని ఆరోపించారు.

## ప్రైవేటు బస్సులు ఢీ.. 26 మందికి గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి – రాజమండ్రి

రాజమహేంద్రవరం దివాన్చెరువు వద్ద మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. విహారయాత్ర ముగించుకుని వస్తున్న నల్గొండ జిల్లా గుండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల బస్సులు ఒకదానినొకటి ఢీకొన్నాయి. రోడ్డుపై గేదె అడ్డు రావడంతో ముందు వెళ్తున్న బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయగా, వెనుక ఉన్న మూడు బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో 26 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ప్రతి ఏడాది ఫాలో అప్ సదస్సు పెట్టండి..

### –సీఎం రేవంత్ ప్రతిపాదన

దావోస్

ప్రతి జులైలో హైదరాబాద్లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్లో ప్రతిపాదించారు. ఈ రోజుల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపార వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని.. అందుకే ప్రతి ఏడాది జులై ఫాలో–అప్ ఫోరం నిర్వహించాలని ఫోరమ్ ప్రతినిధులకు సూచించారు. ఇటీవల తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించిందని సీఎం గుర్తు చేశారు.

# ఏలేశ్వరం మండలం రమణయ్యపేట జే అన్నవరం ఆర్ అండ్ బి రోడ్డు పునర్నిర్మాణం కోరుతూ..

## నేడే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సిపిఎం మహాధర్నా.

- గొంటువాని పాలెం వద్ద ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారకో ధర్నా వంటావార్పు.
- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత తిమ్మారావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

గత దశాబ్ద కాలం పైబడి శిధిలా వ్యవస్థకు చేరుకున్న ఏలేశ్వరం మండలం రమణయ్య పేట–జె అన్నవరం ఆర్ అండ్ బి రహదారి పునర్నిర్మాణాలు కోరుతూ సిపిఎం అనుబంధ సంఘాలతో పాటు గురువారం మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు బుధవారం తెలిపారు. అడ్డతీగల మండలం గుంటువాని పాలెం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట ఆర్ అండ్ బి రహదారిపై ధర్నా, రాస్తారోకో, వంటావార్పు కార్యక్రమాన్ని భారీ ఎత్తుగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మిస్తున్నామని డప్పు కొట్టుకునే కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి అయిన రమణయ్యపేట–జె అన్నవరం రహదారి ఎందుకు పునర్నిర్మించ టం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ రోడ్డు పై ప్రయాణించాలంటేనే గిరిజన ప్రజలు బెంబేలెత్తుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 20 నిమిషాల్లో ప్రయాణించ వలసిన 12 కిలోమీటర్లు రోడ్డుపై వెళ్లాలంటే గంట సమయం పడుతుంది అన్నారు. వాహనాలు మరమ్మత్తులు గురికావడమే కాకుండా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ రహదారిపై గిరిజనులను వైద్య నిమిత్తం మైదాన ప్రాంతాలకు తరలించే అంబులెన్సులు సైతం మరమ్మత్తుల గురై గిరిజనులు అంబులెన్స్ లోనే ప్రసవించడం, ప్రాణాలు పోగొట్టుకోవడం కూడా జరుగుతుందన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన 12 గంటల పాటు ఆందోళన నిర్వహించగా ఐ టి డి ఏ పి ఓ స్వరణ్ రాజ్ సెప్టెంబర్ 28వ తేదీ లోగా ప్రస్తుత కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకపోతే కాంట్రాక్టర్ రద్దు చేసి వెంటనే నూతన కాంట్రాక్టర్ తో పనులు చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆమె ఇచ్చి ఐదు నెలల కాలం పూర్తవుతున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడంతో గిరిజన సంఘాలు, పలు ప్రజా సంఘాలు, ప్రజాప్రతి నిధుల సహకారంతో రోడ్డు నిర్మాణం సహకారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు.



## ఉప్పలగుప్తంలో ఆక్వా చెరువులకు ఇన్సూరెన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్ల గ్రామంలో గల నిమ్మకాయల చిన్నారాజప్ప కళ్యాణ మండపం నందు ఆక్వా చెరువులకు ఇన్సూరెన్స్ అను అంశంపై అవగాహన సదస్సు. ఇన్సూరెన్స్ మరియు మత్స్య శాఖ ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సు ,రొయ్యల సాగులో ఎదురయ్యే నష్టాల నుండి రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడమే లక్ష్యంగా,అలయన్స్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ మరియు రాష్ట్ర మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులతో ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించ బడింది. ఈకార్యక్రమంలో రొయ్యల సాగులో వచ్చే వ్యాధులు,ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను బీమా ద్వారా ఎలా అధిగమించవచ్చో నిపుణులు వివరించారు. సదస్సులోని ముఖ్యాంశాలు బీమా రక్షణ (ఇన్సూరెన్స్ కవరేజ్) రొయ్యల సాగులో వచ్చే ప్రధాన వ్యాధులు (ఉదా డబ్ల్యూ ఎస్ ఎస్ వి ఈహెచ్పి), తుపానులు, వరదలు మరియు ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలకు ఈ బీమా వర్తిస్తుంది. అర్హత మరియు సాగు రకాలు (వెనామీ) మరియు నల్ల రొయ్యల (బ్లాక్ టైగర్) సాగు చేసే రైతులకు, వారు అనుసరించే సాగు పద్ధతులను బట్టి బీమా సదుపాయం కల్పిస్తారు. ప్రీమియం వివరాలు సాగు కాలం (ఉదా 45 నుండి 180 రోజులు) మరియు సాగు చేసే విస్తీర్ణాన్ని బట్టి ప్రీమి యం రేట్లు నిర్ణయించ బడతాయి.క్లెయిమ్ ప్రక్రియ నష్టం జరిగిన వెంటనే 24 గంటల లోపు బీమా సంస్థకు సమాచారం అందించాలని, సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన పరిహారం అందు తుందని అధికారులు తెలిపారు.



ఈ సందర్భంగా మత్స్య శాఖ అధికారులు మాట్లాడుతూ,"ప్రస్తుత పరిస్థితుల్లో రొయ్యల సాగు పెట్టుబడితో కూడుకున్న పని. అకస్మాత్తుగా వచ్చే ధవ్యాధుల వల్ల రైతులు నష్టపోకుండా ఉండా లంటే బీమా అనేది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. అలయన్స్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు సి ఎ. శ్రీనివాసన్ సీనియర్ వైస్ (ప్రెసిడెంట్), కె.వి పార్ధసారథి అసిస్టెంట్ వైస్ (ప్రెసిడెంట్), (పి వెంకటేశ్వర్లు డిప్యూటీ మేనేజర్) మాట్లాడుతూ, రైతులకు సులభమైన పద్ధతిలో బీమా సేవలను అందించడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యశాఖ అధికారులు, అలయన్స్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు మరియు రొయ్యల సాగుదారులు పాల్గొన్నారు. వీటితో పాటుగా జిల్లా మత్స్య శాఖ అధికారీ వారు చెరువులు రిజిస్ట్రేషన్ ఈ నెల 25 లోగా చేసుకోవలసినదిగా ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీ సాడా డైరెక్టర్స్ దేసం శెట్టి లక్ష్మి నారాయణ,విత్తనాల శ్రీనివాసరావు మరియు అగ్నికుల క్షత్రియ ప్రెసిడెంట్ లంకే భీమరాజు అకేటి పెద్ద, రమేష్ రాజు మరియు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## రంగంపేట గ్రామ పంచాయతీలో జల్లికట్టు

- ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని
- జై నాని అని నినాదాలతో మారుమోగిన రంగంపేట పశువుల పండగ
- ఎమ్మెల్యే నాని రాకతో వీక్షకులు, యువత రెట్టింపు ఉత్సాహంతో పశువుల పండుగలో పాల్గొన్నారు





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఏ.రంగంపేట గ్రామ పంచాయతీలో నిర్వహించిన జల్లికట్టు పశువుల పండుగ అత్యంత వైభవంగా.. ఉత్కంఠభరితంగా సాగింది. ఈ వేడుకను తిలకించడానికి చుట్టు పక్కల ప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలిరావడంతో గ్రామం జనసంద్రంగా మారింది. ఉరకలెత్తిన కోడెగిత్తలు, యువత కేరింతలు వివిధ ప్రాంతాల నుండి తీసుకొచ్చిన బలిష్టమైన కోడెగిత్తలను యజమానులు దారాలతో పట్టుకుని పకడ్బందీగా దొడ్లలోకి తరలించారు. అనంతరం వాటిని ఒక్కొక్కటిగా వదిలిపెట్టగా.. కోడెగిత్తలు రంకెలు వేస్తూ జనం మధ్యలోకి దూసుకువచ్చాయి. ఈ క్రమంలో గిత్తలు ఒక్కసారిగా జనం పైకి రావడంతో సందర్శకులు కొంత భయభ్రాంతులకు గురైనప్పటికీ, పండుగ ఉత్సాహం మాత్రం తగ్గలేదు. బహుమతుల కోసం పోటాపోటీ సాహసవంతులైన యువకులు తమ ప్రాణాలకు తెగించి ఉరకలెత్తుతున్న పశువులను నిలువరించడానికి ప్రయత్నించారు. పశువుల కొమ్ములకు కట్టిన చెక్క పలకలను, ఇతర బహుమతులను చేజిక్కించుకోవడానికి యువత పోటీ పడటంతో వాతావరణం వేడెక్కింది.

కిక్కిరిసిన ప్రాంగణం జల్లికట్టును వీక్షించేందుకు ప్రజలు భవనాల పైకి గోడల మీదకు, చెట్లపైకి ఎక్కి అవకాశం ఉన్న ప్రతి చోటు నుండి ఆసక్తిగా తిలకించారు. కేరింతలు, ఈలలతో పుల్లయ్యగారి పల్లి పశువుల పండగ మార్మోగిపోయింది.



## మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు కు ఏర్పాట్లు

### టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం లో 23-01-2026 న జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలలో భాగంగా భారీ కేక్ కటింగ్ మరియు రక్త దాన కార్యక్రమం, హాస్పిటల్స్ లో పెషేంట్ లకు పండ్లు పంపిణి కార్యక్రమం జరుగుతుందని. కావున మండల నాయకులు,గ్రామ పార్టీ నాయకులు అందురు తప్పక పాల్గొని కార్యక్రమంను విజయోత్సవం చేయాలని సూచించారు.

### నేడు మండల పరిధిలోవిద్యుత్ సరఫరాకు అంతరాయం..!

ప్రజా భూమి ప్రతినిధి–చంద్రగిరి


చంద్రగిరి మండల పరిధిలో ఉన్న రంగంపేట, పుల్లయ్య గారి పల్లి, నారావారిపల్లి ,కందుల వారి పల్లి, శేషాపురం,చిన్న రామాపురం, భీమవరం మరియు మూలపల్లి గ్రామాలలో నేడు గురువారంవిద్యుత్ మరమ్మత్తులు నిర్వహణ మెరుగుదలకువిద్యుత్ సరఫరా గురువారం ఉదయం 9 గంటల నుండిమధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈ ఈ ఎం. చిన్న రెడ్డప్పతెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఏఈ నాగరాజ్ కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో చైర్మన్ తనిఖీలు

### లడ్డు తయారీ పోటులో నాణ్యత, నిర్వహణ పై పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ లడ్డు తయారీ పోటును బుధవారం తనిఖీ చేశారు. భక్తులకు అందించే ప్రసాదాల నాణ్యత, శుభ్రత, తయారీ విధానాలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో పాలక మండలి సభ్యులు నాగరాజు, దండి. రాఘవయ్య, లక్ష్మీ నారాయణ, కుసుమకుమారి, శ్రవంతి, సావిత్రి పాల్గొన్నారు. ప్రసాదాల తయారీలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు.



## ఏఐటియుసి సత్యవేడు మహాసభలను జయప్రదం చేయండి

### చిన్ని రాజ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వివిధ కార్మిక సంఘాల మాతృ సంస్థ ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ మహాసభలు జనవరి నెల 25వ తేదీ ఆదివారం వరదయ్యపాలెంలో జరుగుతాయని మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు ఆంబాకం చిన్ని రాజు పిలుపు నిచ్చారు. వరదయ్యపాలెంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ.. దేశ సంపదను పెంచేందుకు వివిధ రంగాలలో అవిరామం లేకుండా శ్రమిస్తున్న కార్మికులు శ్రామికులు, రైతుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలగాట మాడుతున్నాయని దేశంలోని కార్పొరేటర్లకు కోటీశ్వరులకు కొమ్ము కాస్తూ రెక్కాడితే కానీ డొక్కాడని పేద జనాన్ని విస్మరిస్తూ నిర్ణయాలు చట్టాలు చేస్తున్నాయని ఈ పద్ధతిను మానుకుని కార్మికులకు రైతులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే భవన నిర్మాణ కార్మికులను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని పక్కదారి పట్టించిన సంక్షేమ బోర్డు నిధులను సంక్షేమ బోర్డుకు జమ చేయాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. 25వ తేదీ జరిగే మహాసభలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అంగన్వాడి ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజనం కార్మికులు పాఠశాల స్కావెంజర్స్ గ్రీన్ అంబాసిడర్స్ పంచాయతీ కార్మికులు ఆటో.అమాలి తదితర కార్మికుల సమస్యల పై చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేయడానికి మహాసభలో నిర్ణయం జరుగుతుందని సత్యవేడు నియోజకవర్గంలోని కార్మికులు శ్రామికులు వ్యవసాయ కూలీలు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చిన్ని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ ఇతర రంగాల కార్మికుల సంఘం జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు చంద్ర, భాష, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు...

